# మీ వేదాంతశాస్త్రమును కట్టుట

రెండవ పాఠము

క్రైస్తవ వేదాంతశాస్త్రమును అన్వేషించుట

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
క్రైస్తవ వేదాంతశాస్త్రము ........ 2
నిర్వచనములతో సమస్యలు ........ 2
క్రియాశీల నిర్వచనము ........ 4
ఏకత్వము మరియు భిన్నత్వము ........ 6
ఐక్య వేదాంతశాస్త్రము ........ 6
పలు వేదాంతశాస్త్రములు ........ 8
క్రైస్తవ సాంప్రదాయములు ........ 10
"సాంప్రదాయము"ను నిర్వచించుట ........ 11
అభావార్థక నిర్వచనము ........ 11
అనుకూల నిర్వచనము ........ 11
సాంప్రదాయముల యొక్క అభిప్రాయములు ........ 13
సిద్ధాంతము ........ 13
ఆచారము ........ 13
భావనలు ........ 13
సాంప్రదాయముల యొక్క ప్రాముఖ్యత ........ 14
మనలను గూర్చిన అవగాహన ........ 14
ఇతరులను గూర్చిన అవగాహన ........ 15
పునరుద్ధరణ సాంప్రదాయము ........ 16
ఆరంభములు మరియు అభివృద్ధులు ........ 17
ధోరణులు ........ 18
విశేషతలు ........ 19
పునరుద్ధరణ యొక్క సోలస్ ........ 20
లేఖనము యొక్క ఐక్యత ........ 21
దేవుని సిద్ధాంతము ........ 22
మానవ సంస్కృతి ........ 23
ముగింపు ........ 25



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# మీ వేదాంతశాస్త్రమును కట్టుట

రెండవ పాఠము

క్రైస్తవ వేదాంతశాస్త్రమును అన్వేషించుట

## ఉపోద్ఘాతము

ఒక సారి ఒక స్నేహితుని నుండి కొన్ని పనులు చేపించుకొనుటకు వెళ్లిన సంగతి నాకు జ్ఞాపకముంది, కాని అక్కడికి వెళ్లిన తరువాత నేను కేవలం మాట్లాడడానికి, బాగోగులు పంచుకొనుటకు మాత్రమే వెళ్లినట్లు ప్రవర్తించాను. అయితే, నా నిజమైన ఉద్దేశం బయటకు రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు. మరియు అది బయటకు రాగానే, అక్కడ ఉన్న ప్రశాంతత తొలగిపోయింది. మరియు నా స్నేహితుడు నాతో, "నీ నిజమైన ఉద్దేశం ముందుగానే చెబితే బాగుండేది. నేను ఇక్కడికి సిద్ధపడి వచ్చేవాడిని" అని చెప్పిన విషయం నాకు గుర్తుంది.

అవును, చాలా వరకు వేదాంతశాస్త్రము కూడా ఇలానే ఉంటుంది. అనేక సార్లు క్రైస్తవ వేదాంతశాస్త్రవేత్తలు ఎలాంటి ఉద్దేశము లేదన్నట్టుగా వేదాంతశాస్త్రమును చర్చిస్తుంటారు. వారంటారు, "నేను సత్యము మాత్రమే చెబుతున్నాను, నేను కేవలం బైబిలు మాట్లాడుతున్నదానిని మీకు చెబుతున్నాను." కాని క్రైస్తవ వేదాంతశాస్త్రమును వీలైనంత నిష్కాపట్యతతో చర్చించుట మంచిది అని నా అనేక సంవత్సరముల అనుభవము నుండి నేర్చుకున్నాను. ఈ విధంగా అందరు కూడా వారి కన్నులు తెరచుకొని సంభాషించుటకు అవకాశం ఉంటుంది.

మీ వేదాంతశాస్త్రమును కట్టుట అనే మన పాఠముల క్రమములో ఇది రెండవ పాఠం. ఈ పాఠంలో, ఈ అధ్యయనము అంతటిని శాసించు సామాన్య అవగాహనలను మీ ముందుంచుతాము. ఈ పాఠమునకు "క్రైస్తవ వేదాంతశాస్త్రమును అన్వేషించుట" అనే పేరు పెట్టాము, మరియు ఒక విశేషమైన క్రైస్తవ వేదాంతశాస్త్రమును అభివృద్ధి చేయుటలో మనకు సహాయపడు కొన్ని ముఖ్యమైన పూర్వభావిత్వములను కూడా మీ ముందుంచుతాము.

విశాలమైన సమస్యల నుండి సూక్ష్మమైన సమస్యల వరకు ఈ అంశమును మనము మూడు విధానములలో చూద్దాము. మొదటిగా, ఏ వేదాంతశాస్త్రము క్రైస్తవ వేదాంతశాస్త్రమవుతుంది అనే విషయము మీద మన దృష్టికోణమును నిర్వచిస్తాము. రెండవదిగా, కొన్ని వేదాంతశాస్త్ర పరంపరలు క్రైస్తవ వేదాంతశాస్త్రమును ఎలా రూపుదిద్దుతాయో మనము అన్వేషించుదాము. మరియు మూడవదిగా, ఈ పాఠములన్నిటిలో ఒక ఆధారముగా క్రైస్తవ విశ్వాసము యొక్క ఒక విశేష భాగమైన పునరుద్ధరణ వేదాంతశాస్త్రము యొక్క ముఖ్య సిద్ధాంతములను మనము చూద్దాము. మొదటిగా క్రైస్తవ వేదాంతశాస్త్రము యొక్క సామాన్య ఆలోచనను చూద్దాము. ఈ పాఠములలో ఈ పదమును ఉపయోగించినప్పుడు మన అర్థం ఏమైయుంటుంది?



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## క్రైస్తవ వేదాంతశాస్త్రము

దురదృష్టవశాత్తు, మనము చాలా సార్లు "క్రైస్తవ వేదాంతశాస్త్రము"ను గూర్చి మాట్లాడతాముగాని మన అర్థము చాలా సార్లు స్పష్టముగా ఉండదు. కొన్నిసార్లు క్రైస్తవుల యొక్క నమ్మకములను గూర్చి తెలుపుటకు ప్రజలు ఈ పదజాలమును ఉపయోగిస్తారు. కాని చాలాసార్లు క్రైస్తవులు అసలు నిజముగా క్రైస్తవ్యమునకు చెందని అనేక ఇతర నమ్మికలను ధృవీకరిస్తు ఉంటారు. ఇతరులు క్రైస్తవులు నమ్మవలసియున్న పదజాలమును వేదాంతశాస్త్రమును గూర్చి మాట్లాడుట కొరకు ఉపయోగిస్తారు. కాని ఎక్కువ మంది క్రైస్తవులు వారు దేనిని నమ్మాలి అనే అంశమును గూర్చి సమ్మతించరు. దీని కారణంగా మరియు ఇతర సందేహముల కారణంగా, ఈ పాఠములలో "క్రైస్తవ వేదాంతశాస్త్రము" అనే పదమును ఉపయోగించినప్పుడు మన ఆలోచన ఏమైయుంటుంది అనే దాని మీద మనం స్పష్టతను ఇవ్వవలసిన అవసరత ఉన్నది.

మనము మూడు విషయములను చూద్దాము: మొదటిగా, క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్వచించుటలో గల సమస్యలను చూద్దాము; రెండవదిగా, ఒక కార్యశీలక నిర్వచనమును మనము ప్రతిపాదిద్దాము; మరియు మూడవదిగా, క్రైస్తవ వేదాంతశాస్త్రములోని ఐక్యత మరియు భిన్నతలను మనము గమనిద్దాము. క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్వచించునప్పుడు మనం ఎదుర్కొను కొన్ని సమస్యలను మొదట చూద్దాము.

### నిర్వచనములతో సమస్యలు

క్రైస్తవ వేదాంతశాస్త్రమును క్రైస్తవేతర వేదాంతశాస్త్రముతో వేరుగా చూపించుట కొరకు మార్గములను కనుగొనుట ఒక పెద్ద సమస్యయైయున్నది. కొన్ని సార్లు వాటి మధ్య భేదాలు గమనించుట కష్టం కాదు, కాని చాలా సార్లు క్రైస్తవ వేదాంత శాస్త్రమును ఇతరులతో వేరుచేయుట చాలా కష్టమవుతుంది.

దీనిని గూర్చి ఈ విధంగా ఆలోచించండి. క్రైస్తవ్యమును లోకములోని ఇతర పెద్ద మతములతో మనము పోల్చినప్పుడు, అనేక వేదాంతశాస్త్రములు క్రైస్తవ నమ్మకముల కంటే భిన్నమైనవని కనుగొనుటకు చాలా సులభమైనవిగా ఉన్నాయి. ఉదాహరణకు, క్రైస్తవ్యమును మరియు హైందవ మతమును కలుపుటకు కొంతమంది ప్రయత్నించినప్పటికీ, హైందవ మతములో ఉన్న అనేక దేవతారాధన దానిని క్రైస్తవ విశ్వాసము నుండి భిన్నము చేస్తుంది, మరియు ఈ రెండు వేదాంతశాస్త్ర వ్యవస్థలను గూర్చి పొరపాటుపడుట కూడా కష్టమవుతుంది.

మరొక వైపు, ఇస్లాం మతము, హైందవ మతము కంటే ఎక్కువగా క్రైస్తవ్యముతో పోలికలు కలిగియున్నది. క్రైస్తవ్యము వలెనే ఇస్లాం కూడా దాని ఆరంభమును అబ్రాహాములో కనుగొంటుంది. దీని కంటే ఎక్కువగా, ఇస్లాం యొక్క ప్రవక్త మరియు ఆయన అనుచరులు ఖురాన్ వ్రాసినప్పుడు క్రైస్తవ బోధలచే ప్రభావితం అయ్యారు. కాబట్టి, క్రైస్తవ్యము మరియు ఇస్లాం మధ్య అనేక పోలికలు ఉన్నాయి. అయినను, ఇస్లాం మతమును క్రైస్తవ్యముతో వేరుగా చూపుటకు మనము చాలా వరకు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు, ఎందుకంటే వాటి మధ్య కొన్ని ప్రాథమికమైన నిశ్చయమైన భేదములు ఉన్నాయి, క్రైస్తవ్యము క్రీస్తు యొక్క దైవత్వమును మరియు ఆధిపత్యమును ఉద్ఘాటిస్తే, ఇస్లాం ఈ సత్యములను తిరస్కరిస్తుంది అనేది వాటిలో ఒకటి.

యూదా మతమును తీసుకుందాము. క్రైస్తవ్యము యూదా మతములో నుండి పుట్టింది కాబట్టి అది క్రైస్తవ్యముతో మరింత దగ్గర సంబంధమును పోలికను కలిగియున్నది. అయితే, యూదా మతము యేసే క్రీస్తు అనగా మెస్సీయ అని ఒప్పుకోదు గనుక ఎక్కువ మంది దానిని క్రైస్తవ విశ్వాసము అని పొరపాటుపడరు.

ఇవి మరియు ఇతర ప్రపంచ మతముల యొక్క వేదాంతశాస్త్ర దృష్టికోణాలు క్రైస్తవ వేదాంతశాస్త్రము కంటే భిన్నముగా ఉన్నాయి కాబట్టి వీటిని వేరుచేయుట ప్రజలకు కష్టం అనిపించదు. మన మరియు వారి వేదాంతశాస్త్రముల మధ్య సరైన స్పష్టమైన పరిమితులను మనము స్థాపించగలము.

అదే సమయంలో, అనేక వేదాంతశాస్త్ర పాఠశాలలు క్రైస్తవ మరియు క్రైస్తవేతర ఆలోచనను కలగలుపుతాయి, మరియు కొన్ని సార్లు స్వచ్ఛమైన క్రైస్తవ్యమును ఇతర విశ్వాసముల నుండి వేరు చేయుటను కష్టతరం చేస్తాయి. ఇట్టి పలు మత సమ్మేళనం నేటి ప్రసిద్ధిగాంచిన క్రైస్తవ అబద్ధ పూజలైన యెహోవా సాక్షులు, మొర్మన్లు, క్రైస్తవ విజ్ఞానం, సున్మ్యూంగ్ మూన్ విశ్వాసములో చూడవచ్చు. ఆధునిక ఉదారవాదము కొరకు తమ ముందు నడచినవారి యొక్క వేదాంతశాస్త్ర అవగాహనలను విడిచిపెట్టిన అనేక సంఘములు మరియు డినామినేషన్లలో కూడా దీనిని మనము చూడవచ్చు. ఇప్పుడు, ఈ పలు మత సమ్మేళన మతముల యొక్క కొన్ని విషయములను క్రైస్తవేతరమైనవని నిర్ధారించవచ్చుగాని, మరి కొన్ని విషయములు నిజమైన క్రైస్తవ్యమునకు చాలా దగ్గరగా ఉంటాయి. ఈ కారణమును బట్టి, ఇట్టి సందర్భాలలో క్రైస్తవ మరియు క్రైస్తవేతర వేదాంతశాస్త్రముల మధ్య తేడాలను చూపుట మనకు కష్టమవుతుంది.

పరిస్థితిని మరింత కష్టతరం చేయుటకు, క్రీస్తునందు నమ్మకమైన విశ్వాసుల యొక్క వేదాంతశాస్త్ర ఆలోచనను గూర్చి ఒకసారి ఆలోచించండి. నిజమైన క్రైస్తవ్య సందర్భములో కూడా, క్రైస్తవ వేదాంతశాస్త్రమును గూర్చి మాట్లాడుట కంటే, క్రైస్తవ వేదాంతశాస్త్రములను గూర్చి బహు వచనములో మాట్లాడుట సులభముగా ఉంటుంది. అనేక రకముల క్రైస్తవ్యము నేడు ఉనికిలో ఉన్నది కాబట్టి అందరు సంతృప్తిపడే విధంగా ఒక నిజమైన క్రైస్తవ విధానమును గుర్తించుట అసాధ్యమవుతుంది. నిజమైన క్రైస్తవ వేదాంతశాస్త్రములో తూర్పు ఆర్థోడాక్స్ సంఘముల బోధలు కూడా ఉంటాయా? రోమన్ కాథలిక్ సిద్ధాంతముల విషయం ఏమిటి? ప్రొటెస్టెంట్ విశ్వాసము యొక్క స్వచ్ఛమైన విధానము ఏది: ఆంగ్లికన్, బాప్టిస్టు, లూథరన్, మెథడిస్ట్, ప్రెస్బిటేరియన్? సంఘములోని ప్రతి ఒక్క భాగము పలు క్రైస్తవ శాఖల యొక్క స్వచ్ఛతను తమ సొంత విధానములలో విశ్లేషణ చేస్తాయి, మరియు తమ వేదాంతశాస్త్రము అన్నిటి కంటే స్వచ్ఛమైనదని ఇంచుమించు అన్ని శాఖలు నమ్ముతాయి. దీనిని గూర్చి క్రైస్తవ వ్యవస్థలోని అసమ్మతుల దృష్ట్యా ఆలోచన చేస్తే, "క్రైస్తవ వేదాంతశాస్త్రము"ను స్పష్టముగా నిర్వచించుట మరింత కష్టమవుతుంది.

క్రైస్తవ వేదాంతశాస్త్రమును లోకములో ఉన్న వేదాంతశాస్త్ర వ్యవస్థలన్నిటి నుండి వేరుచేయుట కొరకు, క్రైస్తవులుగా ఉండుటకు ప్రజలు నమ్మవలసిన సిద్ధాంతముల జాబితాను ఇవ్వమని మా క్లాసులలో ఉన్న విద్యార్థులను తరచుగా నేను అడుగుతుంటాను.

ఈ విద్యార్థులు కొన్ని ప్రాముఖ్యమైన క్రైస్తవ నమ్మకముల యొక్క పొడవాటి పట్టికను ఇవ్వడానికి ఎక్కువ సమయం పట్టదు. వారు ఈలాంటి కథనములను ఆ పట్టికలో వ్రాస్తారు: యేసు ప్రభువైయున్నాడు; యేసు రక్షకుడు; యేసు రక్షణకు ఏకైక మార్గమైయున్నాడు; యేసు మన పాపముల

కొరకు మరణించాడు; యేసు మరణము నుండి పునరుత్థానుడయ్యాడు; దేవుడు త్రియేకుడు; యేసు సంపూర్ణ మానవుడు మరియు సంపూర్ణ దైవమైయున్నాడు; ప్రజలందరూ పాపులైయున్నారు; కేవలం విశ్వాసము ద్వారానే నీతిమంతులుగా తీర్చబడుట; క్రైస్తవులు పరిశుద్ధంగా ఉండాలి; బైబిలు నిష్కలంకమైన దేవుని వాక్యమైయున్నది. సరే, ఈ అంశములను నమ్ముట ప్రక్కనబెట్టండి, కనీసం ఈ అంశములన్నిటిని గూర్చి ఆలోచన చేయుటకు కూడా ఒక వ్యక్తి మంచి విద్యను పొందినవానిగాను మంచి జ్ఞానము కలిగినవానిగాను ఉండాలని మీరు గమనించవచ్చు.

క్లాసు నుండి ఈ జవాబులు పొందిన తరువాత, నేను బోర్డు నుండి వెనకకు తిరిగి వారిని ఒక ముఖ్యమైన ప్రశ్న అడుగుతాను: మీరు మొట్టమొదటిగా క్రైస్తవులైనప్పుడు వీటిలో ఎన్ని బోధలను మీరు నమ్మారు? మరియు, అవును, వారు కేవలం కొన్నిటిని మాత్రమే నమ్మారని వారు ఒప్పుకోవలసి ఉంటుంది. కాబట్టి మరలా నేను వారిని ఇలా అడుగుతాను, "సరే, మీరు అప్పుడు క్రైస్తవులుగా లేరా మరియు మీకు ఒక క్రైస్తవ వేదాంతశాస్త్రము లేదా? ఈ సిద్ధాంతములన్ని మీరు నమ్మనప్పుడు కూడా క్రైస్తవులుగా లేరా?"

ఇప్పుడు విద్యార్థులు తమ పట్టికలలో జోడించిన సిద్ధాంతములు ముఖ్యమైన క్రైస్తవ బోధనలైయున్నాయి. కాని, ఈ సిద్ధాంతములను అర్థము చేసుకొనకుండా లేక వాటన్నిటిని నమ్మకుండా, కనీసం వాటిని గూర్చి వినకుండా కూడా ఒక వ్యక్తి నిజమైన క్రైస్తవ విశ్వాసము మరియు క్రైస్తవ వేదాంతశాస్త్రమును కలిగియుండగలడని స్పష్టముగా ఉండాలి.

నిజమైన క్రైస్తవ విశ్వాసము కొరకు ఏ సిద్ధాంతములు అత్యంత ప్రాముఖ్యమైనవి? క్రైస్తవ వేదాంతశాస్త్రములో కనీసం ఏమి ఉండాలి? నిజానికి, దాని పరిమితి ఖచ్చితముగా ఏమైయుండాలో దేవునికి మాత్రమే తెలుసు.

మనము క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్వచించుటకు ప్రయత్నించునప్పుడు ఇలాంటి సమస్యలను మనము ఎదుర్కొంటాము. ఇతర మతముల వెలుగులో, మనలను ప్రత్యేకముగా చూపించుకొనుట అంత కష్టం కాదు. కాని, ఒక వేదాంతశాస్త్రము నిజముగా క్రైస్తవమైనదిగా ఉండుటకు దానిలో ఖచ్చితముగా ఏఏ విషయములు ఉండాలి అనేది తెలుసుకొనుట చాలా కష్టమవుతుంది.

ఇలాంటివి మరియు ఇతర సమస్యల కారణంగా ఈ పాఠములలో మన చర్చలను నియంత్రించుటకు "క్రైస్తవ విశ్వాసము" కొరకు ఒక క్రియాశీల నిర్వచనమును నేను ప్రతిపాదించాలని ఆశించుచున్నాను. ఈ నిర్వచనము మనకు ఎదురయ్యే ప్రతి ప్రశ్నకు జవాబు ఇవ్వకపోవచ్చు, కాని ఇది మనకు చాలా ప్రాముఖ్యమైన మరియు ఉపయోగకరమైన స్పష్టతను ఇస్తుంది. అది పూర్ణమైన నిర్వచనము కాదుగాని, మనము ముందుకు కొనసాగుచుండగా అది మన ఉపయోగమునకు సరిపోతుంది.

## క్రియాశీల నిర్వచనము

ఈ పాఠములలో మన క్రైస్తవ వేదాంతశాస్త్రము యొక్క నిర్వచనమును సుపరిచితమైన మరియు పురాతనమైన క్రైస్తవ విశ్వాస వ్యక్తీకరణయైన అపొస్తలుల విశ్వాస ప్రమాణము వైపు మళ్లించుదాము. ఈ విశ్వాస ప్రమాణము ప్రస్తుత రూపములో రెండవ శతాబ్దము నుండి ఉనికిలో ఉంది, మరియు ఆరవ శతాబ్దములో దాని యొక్క వర్తమాన రూపమును సంతరించుకున్నది. తమ క్రైస్తవ విశ్వాసము యొక్క

సారంశముగా ప్రపంచ వ్యాప్తముగా ఉన్న క్రైస్తవులు కొన్ని శతాబ్దాలుగా ఈ విశ్వాస ప్రమాణమును వల్లించారు. అది ఎలా ఉంటుందో మీకు తెలుసు కదా:

పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవుని
నేను నమ్ముచున్నాను.
ఆయన అద్వితీయ కుమారుడును మన ప్రభువైన యేసు క్రీస్తును
నమ్ముచున్నాను.
ఈయన పరిశుద్ధాత్మ వలన
కన్యయగు మరియ గర్భమున ధరింపబడి ఆమెకు పుట్టెను.
పొంతు పిలాతు కాలమందు బాధపడి,
సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి
ఆయన అదృశ్యలోకములోనికి దిగెను.
మూడవ దినమున చనిపోయినవారిలో నుండి తిరిగిలేచెను.
పరలోకమునకెక్కి
సర్వశక్తిగల తండ్రియైన దేవుని కుడిచేతి వైపున కూర్చుండియున్నాడు,
సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు అక్కడ నుండి ఆయన వచ్చును.
పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను.
పరిశుద్ధ సార్వత్రిక సంఘమును
పరిశుద్ధుల సహవాసమును
శరీర పునరుత్థానమును
నిత్యజీవమును
నమ్ముచున్నాను. ఆమేన్.

క్రైస్తవ విశ్వాసము యొక్క ప్రపంచవ్యాప్త వ్యక్తీకరణ క్రైస్తవ్యమును చాలా సులువైన మరియు ప్రాముఖ్యమైన మార్గములలో క్రోడీకరిస్తుంది. మరియు అది మన క్రైస్తవ వేదాంతశాస్త్రమునకు సామాన్య నిర్వచనముగా ఉపయోగపడుతుంది. మన ఉద్దేశముల కొరకు, ఈ విశ్వాస ప్రమాణమును అంగీకరించు వేదాంతశాస్త్రములన్ని క్రైస్తవ వేదాంతశాస్త్రముగా పరిగణించబడతాయి.

ఇప్పుడు, మనమంతా అంత ప్రాముఖ్యముగా ఎంచని కొన్ని నమ్మికలు అపొస్తలుల విశ్వాస ప్రమాణములో ఉన్నాయని మనము ఒప్పుకోవాలి. ఉదాహరణకు, ఒక క్రైస్తవ వేదాంత శాస్త్రమును అధ్యయనము చేయుటకు ముందు ప్రజలు పొంతి పిలాతును గూర్చి తెలుసుకోవాలని మనము నిజముగా చెప్పదలచుచున్నామా? అంతేగాక, "పరిశుద్ధుల సహవాసము" అంటే ఏమిటో మనలో చాలామందికి తెలియదని నేనంటాను.

అదే సమయంలో, క్రైస్తవ వేదాంతశాస్త్రమును దాని యొక్క మౌలిక స్థాయి నుండి అభివృద్ధి చేయుటకు ఉపయోగపడు అనేక క్రైస్తవ నమ్మికలను గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణము మాట్లాడుతుంది అని చెప్పవచ్చు. అలాగే, క్రైస్తవులు తమ మధ్య పంచుకొనుటకు ఉపయోగపడు

వేదాంతశాస్త్రము యొక్క నిర్మాణమును ఆరంభించుటకు కావలసినన్ని నమ్మకములను అది తెలియజేస్తుంది.

ఉదాహరణకు, విశ్వాస ప్రమాణము సృష్టిని గూర్చి మాట్లాడుతుంది. అది త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులను గూర్చి మాట్లాడుతుంది: తండ్రి, ఆయన అద్వితీయ కుమారుడైన యేసు క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ. అది యేసు యొక్క నరావతారము, మరణము, పునరుత్థానము మరియు ఆరోహణమును గూర్చి ప్రస్తావిస్తుంది. పాప క్షమాపణ, మృతుల పునరుత్థానము, ఆఖరి తీర్పు మరియు నిత్య జీవము యొక్క నిరీక్షణను గూర్చి కూడా అది మాట్లాడుతుంది.

అది ఇంత బలమైన మరియు విశాలమైన పునాదిని అందిస్తుంది కాబట్టి, మన క్రైస్తవ వేదాంతము యొక్క ప్రస్తుత నిర్వచనము కొరకు అపొస్తలుల విశ్వాస ప్రమాణమును మనము ఉపయోగిస్తాము. ఈ క్లుప్త పట్టికకు వెలుపల ఉన్న సిద్ధాంతములను గూర్చి మనము మాట్లాడబోతున్నప్పటికీ, ఈ విశ్వాస ప్రమాణమును అనుసరించు వేదాంతశాస్త్రము క్రైస్తవ వేదాంతశాస్త్రమవుతుంది అనే సంతృప్తి మనకు కలుగుతుంది.

## ఏకత్వము మరియు భిన్నత్వము

క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్వచించుటకు మనము అపొస్తలుల విశ్వాస ప్రమాణమును ఉపయోగించినప్పుడు, క్రైస్తవ విశ్వాసములోని వేదాంతశాస్త్రము ఐక్యముగాను మరియు భిన్నముగాను ఉన్నదని వెంటనే స్పష్టమవుతుంది. క్రైస్తవుల మధ్య అనేక సామాన్య నమ్మకములు, ఆచారములు మరియు భావనలు ఉన్నాయి కాబట్టి మనము ఐక్యమైన క్రైస్తవ వేదాంతశాస్త్రమును గూర్చి మాట్లాడవచ్చు. అయితే అపొస్తలుల విశ్వాస ప్రమాణము ప్రస్తావించని అంశములను గూర్చి క్రైస్తవులు భిన్నమైన అభిప్రాయములను కలిగియున్నారు కాబట్టి ఒకదానికొకటి భిన్నముగా ఉన్న అనేక క్రైస్తవ వేదాంతశాస్త్రములను గూర్చి కూడా మాట్లాడుటకు మనము సిద్ధంగా ఉండాలి. మొదట క్రైస్తవుల మధ్య ఉన్న ఐక్యతను పరిగణించుదాము.

### ఐక్య వేదాంతశాస్త్రము

ఉనికిలో ఉన్న పలు సంఘములు మరియు డినామినేషన్లను అన్నిటిని మనము పరిగణించినప్పుడు, క్రైస్తవుల మధ్య వేదాంతశాస్త్ర ఐక్యతను గూర్చి అర్థవంతముగా మాట్లాడుట కష్టమవుతుంది. “మీ క్రైస్తవులు కనీసం మీరు నమ్మువాటిని గూర్చి కూడా సమ్మతి కలిగిలేరుకదా. అలాంటప్పుడు, నేను క్రైస్తవుని కావాలని మీరు ఎందుకు ఆశించుచున్నారు?” అని అన్యులు నన్ను ప్రశ్నించిన సందర్భాలు చాలా ఉన్నాయి. మరియు క్రీస్తు అనుచరులు ఏ విషయములో కూడా సమ్మతించరు అన్నట్లుగా అనిపిస్తుంది అని కొన్ని సార్లు మనం ఒప్పుకొనవలసియుంటుంది. అయితే ఈ అనైక్యత చిత్రములో ఒక భాగము మాత్రమే.

అపొస్తలుల విశ్వాస ప్రమాణము బోధించుచున్నట్లుగా, ప్రపంచవ్యాప్తముగా ఉన్న నిజమైన క్రైస్తవులు అందరు ఒక “పరిశుద్ధ సార్వత్రిక సంఘము”గా ఉన్నారు. మన భిన్నత్వముల మధ్యలో కూడా, లోకములో ఉన్న మతములు మరియు అబద్ధ బోధలకు భిన్నముగా క్రైస్తవులందరూ కొన్ని ప్రాముఖ్యమైన మూల నమ్మకములను ఒప్పుకొంటారు కాబట్టి క్రీస్తు శరీరము వేదాంతశాస్త్ర ఐక్యత

కలిగియున్నది. ఈ పాఠములలో మనము క్రైస్తవ వేదాంతశాస్త్రమును పరిశీలించుచుండగా, క్రైస్తవులందరినీ ఐక్యపరచు విశ్వాస ఐక్యతను మనము గుర్తించవలసియున్నది.

ఎఫెసీ. 4:4-5లో సంఘ ఐక్యతను గూర్చి అపొస్తలుడు మాట్లాడాడు:

> శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాస మొక్కటే, బాప్తిస్మ మొక్కటే . . . (ఎఫెసీ. 4:4-5).

వాస్తవానికి, సంఘము యొక్క సిద్ధాంత ఐక్యత క్రైస్తవులందరూ కలిగియుండవలసిన ఒక లక్ష్యముగా ఉండాలి. యేసు స్వయంగా దీనిని గూర్చి యోహాను 17:22-23లో ప్రార్థించాడు:

> మనము ఏకమైయున్నలాగున, వారును ఏకమై యుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని. వారియందు నేనును నా యందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపి తివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడ ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని (యోహాను 17:22-23).

సంఘమును మరింత దగ్గరగా మనము చూసినప్పుడు, క్రైస్తవుల మధ్య పలు స్థాయిలలో వేదాంతశాస్త్ర ఐక్యత ఉన్నదని మనము చూడవచ్చు. విశాలమైన అవగాహనలో, మన నిర్వచనము ప్రకారం, అపొస్తలుల విశ్వాస ప్రమాణములో వ్యక్తపరచబడిన సూత్రములయందు నమ్మికయుంచుట ద్వారా క్రైస్తవులందరు వేదాంతశాస్త్రపరంగా ఐక్యత కలిగియున్నారు. విశ్వాస ప్రమాణమును ఒప్పుకొనువారి పట్ల, అనగా వారు ఏ సంఘమునకు చెందినవారైనప్పటికీ విశ్వాస ప్రమాణమును ఒప్పుకొను ప్రతి ఒక్కరు తోటి విశ్వాసియైయున్నారు కాబట్టి, వారి పట్ల గౌరవమును సహనమును మరియు ప్రేమను చూపాలని ఈ సామాన్య ఐక్యత పిలుపునిస్తుంది. ఈ వాతావరణములో, ఎఫెసీ 4:15లో మనకు నేర్పబడినట్లు "ప్రేమతో సత్యము మాట్లాడుట"ను మనము నేర్చుకోవాలి.

అంతేగాక, విశ్వాస ప్రమాణములో ప్రస్తావించబడిన వాటికి వెలుపల ఉన్న నమ్మకములను పంచుకున్నప్పుడు క్రైస్తవుల మధ్య వేదాంతశాస్త్ర ఐక్యత పెరుగుతుంది. ఉదాహరణకు, ఆర్థోడాక్స్, కాథలిక్ మరియు ప్రొటెస్టెంట్ వారు త్రిత్వము మరియు క్రీస్తు యొక్క దైవత్వము అను విషయములో ఏకాభిప్రాయములను కలిగియుంటారు. అయితే తమ పరంపరలకు కట్టుబడియున్న ప్రొటెస్టెంట్ డినామినేషన్లు ప్రొటెస్టెంటుయేతర సంఘముల కంటే ఎక్కువ వేదాంతశాస్త్ర ఐక్యతను కలిగియుంటారు.

మన వంటివారితో ఐక్యత కలిగి మనకు భిన్నముగా ఉన్నవారిని విరోధులుగా ఎంచుటకు మనము ప్రయత్నించునప్పటికీ, మనము ఐక్యత కలిగియుండాలని మన ప్రభువు బోధించుచున్నాడు. ఈ కారణము చేత, క్రైస్తవుల మధ్య ఉన్న భిన్నత్వములు క్రీస్తులో మనము కలిగియున్న సామాన్య ఐక్యత నుండి మనలను దారిమళ్లించుటకు ఎలాంటి అవకాశము కూడా ఇవ్వకూడదు. క్రైస్తవులు ప్రతి ఒక్క సిద్ధాంతమును సమ్మతించలేకపోతున్నారని నిరాశ చెందుట కంటే, విశ్వాసము యొక్క మూల సూత్రములను క్రైస్తవులందరు ఒక స్థాయి వరకు అంగీకరిస్తారని మనము గుర్తించాలి. ఈ విధంగా, క్రైస్తవ

వేదాంతశాస్త్రము ఒక ఐక్య సత్యముగా ఉన్నది. మరియు దీని కంటే ఎక్కువగా, క్రీస్తు శరీరములో ఎదుగుచున్న వేదాంతశాస్త్ర ఐక్యతను గూర్చి ప్రకటించుట మన బాధ్యత అవుతుంది.

ఎఫెసీ. 4:14-16లో అపొస్తలుడైన పౌలు ఈ క్రింది విధంగా చెబుతున్నాడు:

> **అందువలన మనమిక . . . కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడినవారమైనట్లుండక, ప్రేమగలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము. ఆయన శిరస్సయి యున్నాడు, ఆయననుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది (ఎఫెసీ. 4:14-16).**

సంఘము కొరకు దేవుని యొక్క కోరిక మరియు మన కొరకు ఆయన స్థాపించిన లక్ష్యము వేదాంతశాస్త్ర విభేదములు కాదుగాని, లేఖన బోధనల ఆధారంగా ఎదుగుచుండు వేదాంతశాస్త్ర ఐక్యత.

క్రైస్తవులు అనేక స్థాయిలలో ఐక్యత కలిగియున్నప్పటికీ, మన మధ్యలో ఉన్న భిన్నత్వముల స్థాయిలను కూడా మనం గుర్తించి అంగీకరించుట చాలా ప్రాముఖ్యమైయున్నది. ఈ విధంగా, మనము కేవలం ఒక క్రైస్తవ వేదాంతశాస్త్రమును గూర్చి మాత్రమేగాక అనేక క్రైస్తవ వేదాంతశాస్త్రములను గూర్చి సరిగానే మాట్లాడుతున్నాము.

## పలు వేదాంతశాస్త్రములు

వారి సంఘములు కానివాటికి సంబంధమును ప్రకటించినప్పుడు, భిన్నత్వము పెరుగుతుందని ప్రొటెస్టెంట్ వారు సులువుగా గుర్తించవచ్చు. పలు డినామినేషన్లు ఒకరినొకరు ఎదుర్కొన్నప్పుడు, వారు ఎక్కువ సార్లు భిన్నత్వమును ఎదుర్కొంటారు. ఉదాహరణకు, తూర్పు ఆర్థోడాక్స్ మరియు పాశ్చాత్య సంఘములు ఒక చోట కలసినప్పుడు, వారి మధ్య గొప్ప భేదములు కనబడతాయి.

ఇప్పుడు, సంఘములో భిన్నత్వమును ఎదుర్కొన్నప్పుడు, మనము ఒక గంభీరమైన ప్రశ్నను అడగాలి: మన మధ్య ఈ భేదములు ఎందుకు ఉన్నాయి? మనమంతా ఒకే ఆత్మను కలిగియున్నాము. మనమంతా ఒకే క్రీస్తును నమ్ముచున్నాము. మనమంతా ఒకే మౌలిక కేంద్ర నమ్మకములను కలిగియున్నాము. అలాంటప్పుడు, క్రైస్తవుల మధ్య భిన్నత్వమునకు కారణాలేమిటి? ఈ ప్రశ్నకు జవాబిచ్చుచుండగా, క్రైస్తవ వేదాంతశాస్త్రముల మధ్య కనీసం రెండు రకముల భేదములను కనుగొనుటలో అది సహాయపడుతుంది.

మొదటిగా, ప్రతి వేదాంత సత్యమునకు మనము ఒకే పట్టుతో ప్రాతినిథ్యం వహించలేము కాబట్టి కొన్ని భేదములు ఉనికిలో ఉన్నాయి. సృష్టింపబడినవారిగా మనము కలిగియున్న పరిమితులు క్రైస్తవ విశ్వాసములోని కొన్ని అంశముల కంటే ఇతర అంశములను ఎన్నుకొని, వాటిని వక్కాణించుటను తప్పనిసరి చేస్తాయి.

ఒకే సమయంలో మన విశ్వాసములోని అన్ని కోణాలకు మనము ఒకే రకమైన ధ్యాసను ఇవ్వలేము. వేదాంతశాస్త్రవేత్తలు మరియు వేదాంతశాస్త్రము కలిగియున్న ఈ పరిమితులు క్రైస్తవుల మధ్య

ఉన్న సిద్ధాంత భిన్నత్వమును చాలా వరకు వివరిస్తాయి. ఎంపిక మరియు వక్కాణము ద్వారా కలుగు ఈ విధమైన భిన్నత్వము పరిపూర్ణమైనదిగాను దేవునిచే ఆమోదింపబడినదిగాను ఉన్నది. అట్టి భిన్నత్వమును దేవుడు ఆమోదిస్తాడు అని మనకు తెలుసు ఎందుకంటే, వారు వ్రాసిన మరియు వక్కాణించిన విషయములలో లేఖన రచయితలు కూడా భిన్నాభిప్రాయాలు కలిగియుండినారు.

ఉదాహరణకు, యేసు జీవిత సత్యములోని పలు అంశముల మీద ధ్యాస ఉంచునట్లు దేవుడు మత్తయి, మార్కు, లూకా, మరియు యోహానులను ప్రేరేపించాడు కాబట్టి మనకు నాలుగు వేర్వేరు సువార్త పుస్తకములు ఉన్నాయి. పరిశుద్ధాత్మ యొక్క అమోఘమైన ప్రేరణ ఆధీనములో ఉండిన క్రైస్తవులు కూడా వారి వక్కాణింపులలో భిన్నత్వమును చూపారు కాబట్టి, నేటి క్రైస్తవులకు కూడా ఇదే నిజమైయున్నదని మనము సంతోషించాలి.

దేవుడు పలు రకముల పువ్వులు మరియు చెట్లను ప్రేమించుచున్నట్లే, పర్వతములు మరియు లోయలలను బట్టి సంతోషించుచున్నట్లే మరియు పలు రకముల ప్రజలను సృష్టించుటలో ఆనందిస్తున్నట్లే, ఆయన పిల్లలు తమ వేదాంతశాస్త్రములను పలు మార్గములలో అభివృద్ధి చేయుటను చూసి కూడా ఆయన సొంతోషిస్తాడు.

న్యూయార్క్ పట్టణములో ఉన్న క్రైస్తవ వేదాంతశాస్త్రము కంటే గ్రామీణ ఆఫ్రికా ప్రాంతము భిన్నమైన సత్యములను ఎంపిక చేసుకొని వక్కాణించాలని మనము ఆశించవలసియున్నది. బీజింగ్ యొక్క క్రైస్తవ వేదాంతశాస్త్రము కంటే దక్షిణ అమెరికాలోని క్రైస్తవ వేదాంతశాస్త్రము భిన్నముగా ఉండాలని మనము ఆశించాలి. వారి సొంత సాంస్కృతిక సందర్భములకు అనుగుణంగా, మరియు తమ వ్యక్తిగత అవసరతలకు స్పందనగా తమ విశ్వాసములోని పలు అంశములను వ్యక్తపరచుటకు దేవుడు ఆయన యొక్క విమోచనా జనులను నడిపించున్నట్లు ఈ భిన్నత్వము కారణమవుతుంది.

రెండవ స్థానంలో, ఇతర రకముల భిన్నత్వములు అంత నిరుపద్రమైనవి కావు మరియు వాటి పట్ల మరింత జాగ్రత్త అవసరమైయున్నది. వక్కాణింపు లేక ఎంపికలను గూర్చిన విషయములు గాక, గుంపులు లేక వ్యక్తులు అబద్ధ సిద్ధాంతములు, ఆచారములు మరియు భావనలలోనికి దారిమళ్లినప్పుడు ఈ భేదములు కలుగుతాయి.

సంఘములో ఇలాంటి భిన్నత్వము తలెత్తినప్పుడు, కనీసం ఒక వ్యక్తి లేక గుంపు ఒక అబద్ధ దృష్టికోణము కలిగియుంటారు. మరికొన్ని సందర్భాలలో, ప్రతి ఒక్కరు ఆ అబద్ధములో జీవిస్తుండవచ్చు. మరియు ఈ సందర్భాలలో, మనము వినయముతోను నిజాయితీతోను తప్పిదము ఎక్కడ దాగియున్నదో కనుగొనుటకు ప్రయత్నించాలి.

తప్పిదమును కనుగొనుటకు, ఒకవైపు మనము, స్వయం విశ్లేషణ గలవారిగా, అనగా మన వేదాంతశాస్త్రములోనికి ప్రవేశించిన అబద్ధ నమ్మకములను విడిచిపెట్టుటకు సిద్ధంగా ఉండాలి. మరొక వైపు, తమ అవగాహనలను అభివృద్ధి చేసుకొనుటలో ఇతర విశ్వాసులకు సహాయం చేయుటకు సిద్ధంగా ఉండాలి. కొన్నిసార్లు ఇది చాలా సులభంగా ఉంటుంది, కాని మరికొన్ని సార్లు ఈ ప్రక్రియ అత్యంత కష్టముగా ఉంటుంది. అయితే మనము దీనిని మాత్రం ఖచ్చితముగా ఆశించవచ్చు: క్రీస్తు మహిమలో తిరిగివచ్చునంత వరకు అన్ని తప్పిదముల నుండి మనలను మనము మరియు ఇతరులను దూరం చేయలేము. అయినను, లేఖనము యొక్క సత్యములకు స్వయంగా కట్టుబడియుండి ఇతరులు కూడా

కట్టుబడియుండునట్లు సహాయం చేయుటలో శ్రమించుట, క్రీస్తు అనుచరులుగా మన బాధ్యతయైయున్నది. 1 తిమోతి 4:16లో పౌలు వ్రాసిన మాటలను జ్ఞాపకము చేసుకోండి:

> నిన్నుగూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలుకడగా ఉండుము; నీవీలాగుచేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు (1 తిమోతి 4:16).

తుదకు, క్రైస్తవ విశ్వాసము యొక్క అంశమును మనము పరిగణలోనికి తీసుకున్నప్పుడు, క్రీస్తు అనుచరుల మధ్యలో వేదాంతశాస్త్ర ఐక్యత మరియు భిన్నత్వమును విశ్లేషించునప్పుడు మనము తీవ్ర అభిప్రాయములను నివారించాలి. వేదాంతశాస్త్ర ఐక్యత యొక్క ప్రాముఖ్యతను మనము ఎన్నడూ తిరస్కరించకూడదు — అది క్రీస్తు ప్రార్థించిన ఐక్యతను వ్యతిరేకిస్తుంది. కాని మనము మరొక తీవ్ర అభిప్రాయమును కలిగి క్రీస్తు రాకకు ముందు ప్రపంచములో ప్రతి విషయమును అందరు అంగీకరించాలని కూడా ఆశించకూడదు — అది మన మానవ పరిమితులను మరియు మన జీవితముల మీద పాపము యొక్క నిరంతర ప్రభావమును వ్యతిరేకిస్తుంది.

నిజమైన క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు ఈ పాఠములలో మనము ప్రయత్నించుచుండగా, మన వేదాంతశాస్త్ర ఐక్యత యొక్క మౌలిక వ్యక్తీకరణముగా అపొస్తలుల విశ్వాస ప్రమాణమును మనము ఉపయోగిస్తాము. ఇది మనము ఇతర విశ్వాసులతో పంచుకొను అద్భుతమైన సామాన్యతను మనకు తరచుగా జ్ఞాపకం చేస్తుంది. కాని అదే సమయంలో, అనేక సిద్ధాంతములు అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క పరిమితికి వెలుపల ఉన్నాయి కాబట్టి, క్రైస్తవుల మధ్య మనము ఎదుర్కొనబోవుచున్న భిన్నత్వములను గూర్చి కూడా అది మనకు జ్ఞాపకం చేస్తుంది.

ఈ పాఠములలో "క్రైస్తవ వేదాంతశాస్త్రము" అను మాటకు మన అర్థము ఏమిటో మనము చూశాము కాబట్టి, ఇప్పుడు మనము మన రెండవ అంశమును చూద్దాము: క్రైస్తవ్యములోని వేదాంతశాస్త్ర సాంప్రదాయములు. మనము క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుచుండగా పలు వేదాంతశాస్త్ర సాంప్రదాయముల యొక్క స్థానం ఏమైయున్నది?

## క్రైస్తవ సాంప్రదాయములు

ఈ ప్రశ్నకు జవాబిచ్చుటకు మనము మూడు అంశాలను చూద్దాము: మొదటిగా, "వేదాంతశాస్త్ర సాంప్రదాయము" అను పదమును మనము నిర్వచించుదాము; రెండవదిగా, వేదాంతశాస్త్ర సాంప్రదాయముల యొక్క కొన్ని అభిప్రాయములను పరీక్షించుదాము; మరియు మూడవదిగా, మన జీవితముల మీద సాంప్రదాయముల యొక్క ప్రభావమును గూర్చిన అవగాహన కలిగియుండుట యొక్క ప్రాముఖ్యతను పరీక్షించుదాము. క్రైస్తవ వేదాంతశాస్త్ర సాంప్రదాయమును గూర్చి మనము మాట్లాడునప్పుడు మన ఉద్దేశము ఏమిటో మొదట చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## "సాంప్రదాయము"ను నిర్వచించుట

ఇవాంజెలికల్ క్రైస్తవులు "సాంప్రదాయము" అనే పదమును అనేక విధాలుగా ఉపయోగిస్తారు కాబట్టి దీనిని మనము ఎలా ఉపయోగిస్తాము అని స్పష్టముగా చెప్పవలసిన అవసరత ఉన్నది. మొదటిగా ఒక వ్యతిరేక నిర్వచనమును ఇచ్చి, అనగా మన అర్థము ఏమైయుండదో వివరించుట ద్వారా ఈ విషయమును స్పష్టము చేసి, తరువాత మన అర్థము ఏమైయున్నదో తెలియజేయు ఒక అనుకూల నిర్వచనమును వ్యక్తము చేద్దాము. మొదటిగా, నేడు అనేక ఇవాంజెలికల్ పరిసరాలలో "సాంప్రదాయము" అనే పదమునకు కొన్ని అభావార్థక అభిప్రాయములు ఉన్నాయని మనము గుర్తించాలి ఎందుకంటే అది మనము "సాంప్రదాయవాదము" అని పిలిచే దానికి దగ్గర సంబంధం గలదైయున్నది.

### అభావార్థక నిర్వచనము

జాన్ ఫ్రేమ్ ఈ మధ్య కాలంలో చెప్పినట్లుగా, "సోల స్క్రిప్చుర ఉల్లంఘించబడినప్పుడు సాంప్రదాయవాదము ఉనికిలోకి వస్తుంది." ఒక మాటలో, సాంప్రదాయవాదము వేదాంతశాస్త్ర నమ్మకములను లేఖనమునకు బదులుగా మానవ ఎంపికల మీద, చాలా సార్లు ఎంతో కాలంగా ఉనికిలో ఉన్న సాంప్రదాయిక ఎంపికల మీద ఆధారితం చేస్తుంది.

యేసు ఆయన దినములలోని సాంప్రదాయవాదమును వ్యతిరేకించాడను విషయం స్పష్టముగా ఉంది. యేసు శాస్త్రులు, పరిసయ్యులు మరియు సద్దూకయ్యుల యొక్క సాంప్రదాయాలకు విరుద్ధంగా స్థిరముగా నిలబడినాడు ఎందుకంటే వారు లేఖనముల కంటే ఎక్కువగా తమ సొంత అభిప్రాయములను గట్టిగా పట్టుకున్నారు. మార్కు 7:8, 13లో యేసువారితో ఇలా అన్నాడు:

> మీరు దేవుని ఆజ్ఞను విడిచిపెట్టి, మనుష్యుల పారంపర్యాచారమును గైకొనుచున్నారు . . . మీరు నియమించిన మీ పారంపర్యాచారము వలన దేవుని వాక్యమును నిరర్థకము చేయుదురు. ఇటువంటివి అనేకములు మీరు చేయుదురని చెప్పెను (మార్కు 7:8, 13).

ఇప్పుడు, క్రీస్తు అనుచరులు సాంప్రదాయవాదమును తిరస్కరించాలి ఎందుకంటే కేవలము లేఖనమునకు మాత్రమే చెందవలసిన అధికారమును అది మానవ అభిప్రాయమునకు ఇస్తుంది. దేవుని ప్రత్యక్షతగాక మానవ మూర్ఖత్వము మన విశ్వాసమును సులువుగా నడిపిస్తుంది కాబట్టి, యేసు ఆయన దినములలో చేసినట్లే మనము సాంప్రదాయవాదమును అన్ని విధాలుగా వ్యతిరేకించాలి.

రెండవదిగా, సాంప్రదాయవాదమును మనము వ్యతిరేకించవలసినప్పటికీ, స్వతహాగా సాంప్రదాయమును గూర్చి మాత్రం మనము వేరొక అభిప్రాయం కలిగియుండాలి. ఒక వేదాంతశాస్త్రమును నిర్మించుటలో సాంప్రదాయము ఎలాంటి పాత్రను పోషిస్తుంది?

### అనుకూల నిర్వచనము

మన ఆధునిక ఇవాంజెలికల్ చెవులకు అది ఎంత వింతగా వినిపించినప్పటికిని, అపొస్తలుడైన పౌలు వాస్తవానికి క్రీస్తు శరీరములో సాంప్రదాయమునకు ఒక నిశ్చయాత్మక పాత్రను ఉద్ఘాటించాడు. 1 కొరింథీ 15:3లో ఆయన కొరింథీయులకు ఏమి వ్రాయుచున్నాడో వినండి:

> నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను (1 కొరింథీ 15:3).

"మీకు అప్పగించితిని" అనే వ్యక్తీకరణ *పారడిడోమి* అయ్యున్నది మరియు "పొందితిని" అనే వ్యక్తీకరణ *పరలంబనో* అయ్యున్నది. తాను చేయుచున్న క్రైస్తవ బోధల యొక్క బదిలిని వర్ణించుటకు పౌలు రచనలలో ఈ పదములు అనేకసార్లు కనిపిస్తాయి.

ఈ పరిశీలనలు మన చర్చకు చాలా ప్రాముఖ్యమైనవి ఎందుకంటే, అవి మొదటి శతాబ్ద యూదుల సందర్భాలలో యూదా సాంప్రదాయములను గూర్చిన బోధలను వర్ణించుటకు ఉపయోగింపబడిన పదములైయున్నవి. అందువలన, క్రైస్తవ విశ్వాసము ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి, ఒక తరము నుండి మరొక తరమునకు అందించవలసిన ఒక సాంప్రదాయముగా పౌలు చూశాడు. పౌలు యొక్క ఉపయోగమునకు కొంత వరకు భిన్నముగా మనము "సాంప్రదాయము" అనే పదమును ఉపయోగించుచున్నప్పటికీ, "క్రైస్తవ సాంప్రదాయము" లేక "క్రైస్తవ సాంప్రదాయముల" యొక్క అంత్యప్రత్యయములతో మనము ఇబ్బంది చెందవలసిన పని లేదు, ఎందుకంటే పౌలు తానే స్వయంగా సాంప్రదాయ భాషను నిశ్చయాత్మక రూపములో ఉపయోగించాడు.

ఇప్పుడు మన ఉద్దేశముల కొరకు, ఒక వేదాంతశాస్త్ర సాంప్రదాయమును ఈ క్రింది విధంగా నిర్వచించవచ్చు:

> సంఘము యొక్క శాఖలను ఒకదాని నుండి మరొక దానిని భిన్నముగా చూపు ఒక పురాతనమైన వేదాంతశాస్త్ర సిద్ధాంతము, ఆచారము, లేక భావన.

ఈ నిర్వచనమును రెండు ముఖ్య భాగములుగా విభజించుదాము. మొదటిగా, అది "ఒక పురాతనమైన వేదాంతశాస్త్ర సిద్ధాంతము, ఆచారము లేక భావన." అనగా, ఈ పాఠములలో మనము వేదాంతశాస్త్ర సాంప్రదాయమును గూర్చి మాట్లాడునప్పుడు, ఈ మధ్య కాలంలో ఆరంభమైన ఒక విషయము మన ఆలోచనలో లేదు. భిన్నంగా, మన పరిభాషలో ఒక నమ్మకముల వ్యవస్థ కొంత కాలముగా ఉనికిలో ఉంటేనే ఒక వేదాంతశాస్త్ర సాంప్రదాయము కాగలదు. మన నిర్వచనము ప్రకారం, అనేక సంవత్సరాలుగా సంఘము అంగీకరించిన నమ్మకములు మాత్రమే సాంప్రదాయములు కాగలవు.

మరియు రెండవదిగా, ఒక వేదాంతశాస్త్ర పరంపర "సంఘము యొక్క శాఖలను ఒకదాని నుండి మరొక దానిని భిన్నముగా చూపుతుంది." మరొక మాటలో, కొన్ని విశేషమైన డినామినేషన్లు లేక విశ్వాసుల యొక్క సహవాసముల యొక్క ప్రత్యేకమైన గుణములుగా గుర్తించబడు ఆ లక్షణములు మన మనస్సులో ఉన్నాయి. ఒక బాప్టిస్టును బాప్టిస్టుగా ఏమి చేస్తుంది? బాప్టిస్టు సాంప్రదయము. ఒక మెథడిస్టును మెథడిస్టుగా ఏమి చేస్తుంది? మెథడిస్టు సాంప్రదాయము. విశ్వాసుల గుంపులు చాలా కాలం వరకు ఒకే రకమైన అభిప్రాయములను పంచుకున్నప్పుడు, ఆ అభిప్రాయములు వారి యొక్క విశేషమైన వేదాంతశాస్త్ర మార్గములుగా మారిపోతాయి. సంఘము యొక్క ఒక శాఖ కంటే ఎక్కువగా మరొక శాఖ మీద వారి మనస్సు లగ్నమవుతుంది.

వేదాంతశాస్త్ర సాంప్రదాయముల యొక్క అర్థమును మనము నిర్వచించాము కాబట్టి, వేదాంతశాస్త్ర సాంప్రదాయముల మధ్య కొన్ని అభిప్రాయాలు ఉన్నాయని కూడా మనము గుర్తించాలి.

## సాంప్రదాయముల యొక్క అభిప్రాయములు

మునుపటి పాఠంలో, వేదాంతశాస్త్రములో సిద్ధాంతము, ఆచారము మరియు భావన ఉన్నదని మనము గమనించాము. ఈ కారణము చేత, క్రైస్తవ్యములోని వేదాంతశాస్త్ర పరంపరలు ఈ క్రింది మూడు విభాగములలో ఒకటి లేక రెండు విభాగములకు చెందినవన్నట్టుగా ఉన్నాయని గ్రహించుట ఉపయోగకరంగా ఉంటుంది: సిద్ధాంతమును ఉద్ఘాటించువారు; ఆచారమును ఉద్ఘాటించువారు; మరియు భావనలను నొక్కిచెప్పువారు. మొదటిగా, సంఘము యొక్క కొన్ని శాఖలు ఇతర శాఖలతో సిద్ధాంతముల మీద వాటి యొక్క సాంప్రదాయిక ఉద్ఘాటింపుల ఆధారంగా భిన్నంగా ఉంటాయి.

### సిద్ధాంతము

వారు కలిగియున్న సిద్ధాంతముల ఆధారంగా తమ ప్రాథమిక గుర్తింపును కనుపరచు డినామినేషన్లు మనకు బాగుగా తెలుసు. వారి బోధా పరిచర్యలు మరియు సిద్ధాంత నమ్మికలు వారి క్రైస్తవ విశ్వాసమునకు కేంద్రముగా ఉన్నాయి. దురదృష్టవశాత్తు, సంఘము యొక్క ఈ శాఖలు సిద్ధాంత నిఘంటువులుగా ఉండుటకు, అనగా, సిద్ధాంత వివాదాల మీద పూర్వాక్రమణ కలిగియుండుటకు ఇష్టపడతారు. మరియు వారు అత్యధిక స్థాయిలో సిద్ధాంత ఐక్యతను కోరతారు. ఈ సిద్ధాంతముల పూర్వాక్రమణ చాలా సార్లు జ్ఞానవాదమునకు నడిపిస్తుంది, మరియు అక్కడ విశ్వాసము యొక్క దత్తాంశములను నేర్చుకొనుట మరియు అర్థం చేసుకొనుట మాత్రమే గురి అవుతుంది.

### ఆచారము

రెండవదిగా, సంఘములోని ఇతర సాంప్రదాయములు తమను తాము తమ ఆచారముల ఆధారంగా పేరుపరచుకొంటారు. వారు ఏమి బోధించుచున్నారు అనే దాని ఆధారంగా గాక, వారి కార్యముల ఆధారంగా అనేక సంఘములు తమ ప్రత్యేక గుర్తింపును కనుగొంటారు. వారి క్రైస్తవ సేవ మరియు కార్యక్రమాలు వారి యొక్క గొప్ప బలముగా ఉన్నాయి. వారు తమ సభ్యుల కొరకు చేయవలసిన పనులు మరియు చేయకూడని పనులు అనే పొడవాటి పట్టికను కలిగియుంటారు. అయితే, దుఃఖకరముగా సంఘము యొక్క ఈ శాఖలు క్రైస్తవ విశ్వాసమును కేవలం కార్యాచరణగా మాత్రమే పరిగణిస్తారు. క్రైస్తవ్యము కేవలం క్రియల కొరకు మాత్రమే ఉనికిలో ఉన్నట్లు ఉంటుంది. మరియు కార్యముల మీద ఈ పూర్వాక్రమణ చాలా సార్లు చట్టవాదమునకు దారి తీస్తుంది.

### భావనలు

మరియు మూడవదిగా, మరికొన్ని వేదాంతశాస్త్ర సాంప్రదాయములు తమనుతాము తమ భావనల ఆధారంగా పేరుపరచుకొంటారు. క్రైస్తవ విశ్వాసము యొక్క భావనాత్మక కోణము ఈ సంఘములలో కేంద్రముగా ఉంటుంది. మతపరమైన అభిమానములు ఎంత గొప్ప విలువ కలిగియుంటాయంటే చాలా సార్లు ఇతర విషయాలను వీరు ప్రక్కనబెట్టేస్తారు. ఈ క్రైస్తవులకు సిద్ధాంతముతో నిమిత్తం ఉండదు. మరియు వారికి సౌకర్యవంతముగా ఉంటే తప్ప, కొన్ని విధములైన నడవడికలను ఆచరించుటకు వారు ఇష్టపడరు. ఈ కారణము చేత, సంఘము యొక్క ఈ శాఖలు భావనాత్మకవాదము ద్వారా నడిపించబడుట సాధారణ విషయమైయున్నది.

కాబట్టి, ప్రతి ఒక్కరు క్రైస్తవ సాంప్రదాయముల యొక్క ధోరణులను పలు విధములుగా విశ్లేషించవలసియున్నదని చెప్పనవసరం లేదు. అయితే, వేదాంతశాస్త్ర సాంప్రదాయములు సాధారణంగా ఈ అవగాహనలలో ఒకటి లేక రెంటిని ఉద్ఘాటించుట ద్వారా తమ గుర్తింపులు పొందుకుంటాయని చెప్పుట సమంజసమవుతుంది.

ఇప్పుడు మనము క్రైస్తవ సాంప్రదాయముల యొక్క ఆలోచనను మరియు అట్టి సాంప్రదాయములు సాధారణంగా కనుపరచు ధోరణులను నిర్వచించాము కాబట్టి, వేదాంతశాస్త్రమును కట్టుట అను ఈ పాఠముల మీద వేదాంతశాస్త్ర సాంప్రదాయముల యొక్క ప్రభావమును మనము గుర్తించవలసియున్నది.

## సాంప్రదాయముల యొక్క ప్రాముఖ్యత

సులువుగా చెబితే, ఈ విషయముల యొక్క అవగాహన రెండు ముఖ్యమైన పాత్రలను పోషిస్తుంది: మొదటిగా, మనలను గూర్చి మనము ఎక్కువగా అర్థము చేసుకొనుటలో అది సహాయపడుతుంది; మరియు రెండవదిగా, ఇతరులను గూర్చి ఎక్కువగా అర్థము చేసుకొనుటలో కూడా అది సహాయపడుతుంది. వేదాంతశాస్త్ర సాంప్రదాయముల వెలుగులో వేదాంతశాస్త్ర విద్యార్థులు తమను తాము ఏ విధముగా చూడాలి అనే విషయమును గూర్చి ఒక్క నిమిషం ఆలోచన చేద్దాము.

### మనలను గూర్చిన అవగాహన

చాలా సార్లు, క్రైస్తవులు సంఘములో ఉన్న వేదాంతశాస్త్ర శాఖలకు వేరుగా లేక తటస్థంగా ఉన్న మార్గములలో తమ వేదాంతశాస్త్రములను నిర్మించుకొనుటకు ప్రయత్నిస్తారు. వారికి ఏ సాంప్రదాయము లేదు గాని వారు కేవలం బైబిలు చదివితే పరిశుద్ధాత్ముడు వారికి సమస్తమును బోధిస్తాడని చెప్పు విద్యార్థుల మాటలను నేను లెక్కలేనన్ని సార్లు విన్నాను.

ఈ ఆలోచనా దృష్టి చాలా జనసమ్మతమైయున్నది మరియు ఇది జ్ఞానోదయ ఆధునికవాదము యొక్క దృష్టికోణముల ద్వారా సమర్థించబడుతుంది. జ్ఞానోదయము తరువాత కాలములోని బైబిలు యొక్క గంభీరమైన విద్యా అధ్యయనము యొక్క లక్ష్యము వేదాంతశాస్త్ర పక్షపాతములు మరియు సాంప్రదాయముల నుండి తమను తాము దూరము చేసుకొనుట అయ్యున్నది.

క్రైస్తవ విశ్వాసము యొక్క హేతువాదమును సమర్థించుటకు తాను చేసిన ప్రయత్నంలో డెస్కార్టేస్ ఈ పద్ధతిని ఉపయోగించాడని మీరు జ్ఞాపకం చేసికొనవచ్చు. ఒక సామాన్య నమ్మిక నుండి జ్ఞానమును వేరుపరచుటకు డెస్కార్టేస్ సమస్తమును సందేహించాడు. ఒక స్పష్టమైన హేతుబద్ధ సత్యము యొక్క అన్వేషణలో మూఢనమ్మకములు మరియు తాత్కాలిక మత సాంప్రదాయముల వంటి నమ్మకములను విడిచిపెట్టాలి.

ఇప్పుడు అనేక మార్గములలో, తమ మతపరమైన వారసత్వము నుండి, తమ విశేష క్రైస్తవ వేదాంతశాస్త్ర సాంప్రదాయము నుండి తమను తాము వేరుపరచుకోవాలని ప్రయత్నించు విద్యార్థులు, వేదాంతశాస్త్రమునకు జ్ఞానోదయమును, డెస్కార్టేస్ యొక్క స్థాయిలను అన్వయిస్తున్నారు. దుఃఖకరంగా, ఈ మధ్య శతాబ్దములలో మనము పశ్చిమ సంఘాలలో చూస్తున్న మతభ్రష్టత్వమునకు వేదాంతశాస్త్రము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పట్ల ఇట్టి అవగాహన కారణముగా ఉన్నది. ఆధునిక ఉదారవాదం వేదాంతశాస్త్రమునకు ఆధునిక జ్ఞానోదయవాదమునకు అన్వయించుటకు ఫలితంగా ఉన్నది.

అయితే వేదాంతశాస్త్ర సాంప్రదాయములతో వ్యవహరించుటకు మరింత ఉత్తమమైన మార్గం ఉన్నది. మన వేదాంతశాస్త్ర అవగాహనల నుండి మనలను మనం వేరుపరచుకొనుటకు ప్రయత్నించుటకు బదులుగా, స్వయం-అవగాహన కొరకు ప్రయాసపడుట మరింత ఉపయోగకరంగా ఉంటుంది. మరొక మాటలో, ఒక వేదాంతశాస్త్రమును నిర్మించుచుండుటపై తరచుగా ప్రభావము చూపు వారసత్వమును గూర్చి మరి ఎక్కువగా తెలుసుకొనుట మనకు సహాయకరంగా ఉంటుంది, ఎందుకంటే స్వయం-అవగాహన ఈ ప్రభావములలో కొన్నింటిని విశ్లేషించుట మరియు నియంత్రించుటలో మనకు సహాయపడుతుంది.

మనలను మనం కొన్ని ప్రశ్నలు అడుగుకొనుట సహాయకరంగా ఉంటుంది. మొదటిగా, సంఘము యొక్క ఏ శాఖను మీరు స్థానిక శాఖగా పరిగణిస్తారు? మీరు ఒక డినామినేషన్ గూర్చి లేక ఒక ఉద్యమము వంటి దానిని గూర్చి, అధికారిక లేక అనధికార సంస్థలను గూర్చి ఆలోచన చేయవచ్చు. దీనిని మించి, మీ సాంప్రదాయము యొక్క సామాన్య ధోరణులు ఏమైయున్నాయి? మీ సంఘము యొక్క శాఖ ఆర్థోడాక్సి, ఆర్థోప్రాక్సిస్, లేక ఆర్థోపాథోస్ లో దేనిని ఎక్కువ ఉద్ఘాటిస్తుంది? మీరు దేనిని గూర్చి ఎక్కువ చింతిస్తారు: సిద్ధాంతము, ప్రవర్తన, లేక భావనలు? ఏది మిమ్మును మీ విశ్వాసములో ప్రేరేపిస్తుంది? క్రీస్తులో ఏది మీ జీవితమునకు శక్తిని ఇస్తుంది? తరువాత ఈ క్రింది ప్రశ్నలు అడుగుట ద్వారా మీ సాంప్రదాయము యొక్క స్వభావమును మరింతగా గుర్తించుటకు ప్రయత్నించండి: ఏ విధమైన సిద్ధాంతములు అత్యంత ప్రాముఖ్యమైనవిగా ఉన్నాయి? ఏ ప్రవర్తనలు ఎక్కువ వక్కాణింపబడుతున్నాయి? ఏ భావనలు అంగీకార యోగ్యముగాను మరియు అనంగీకారముగాను ఉన్నాయి? ఇట్టి ప్రశ్నలకు మీరు జవాబులు ఇవ్వగలిగినప్పుడు, మీ సొంత క్రైస్తవ సిద్ధాంతమును అభివృద్ధి చేయుచుండగా మీ సొంత సందర్భాల యొక్క ప్రభావములను నియంత్రించు పరిస్థితిలో మీరు ఉంటారు.

ఇప్పుడు వేదాంతశాస్త్ర సాంప్రదాయము మన మీద ప్రభావము చూపుతున్నందు వలన మాత్రమే ప్రాముఖ్యమైనది కాదు గాని, అది ఇతరుల మీద ప్రభావములు చూపుతుంది కాబట్టి కూడా ప్రాముఖ్యమైనదైయున్నది.

### ఇతరులను గూర్చిన అవగాహన

ఇతర విశ్వాసులతో మనము వేదాంతశాస్త్రమును చర్చించు ప్రతిసారి, మన వలెనే వారి సాంగత్యములు మరియు వారి సాంప్రదాయములు వారిపై బలమైన ప్రభావమును చూపుతున్నాయని మనము ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకోవాలి. వారు చెందియున్న వేదాంతశాస్త్ర శాఖ వారు కలిగియున్న అనేక నమ్మికలను కూడా వివరిస్తుంది. అనగా మీరు కలిగియున్న ఉద్దేశము కంటే ఇతర క్రైస్తవులకు పూర్తిగా భిన్నమైన ఉద్దేశము ఉండవచ్చు. వారికి భిన్నమైన ప్రాధాన్యతలు, బలములు మరియు బలహీనతలు ఉండవచ్చు. ఇతరులను గూర్చి మనము ఈ విషయమును ఎంతగా గుర్తించగలిగితే, అంత ఫలభరితముగా మన పరస్పర సంభాషణలు ఉంటాయి.

క్రైస్తవులు కేవలం తమను గూర్చిన అవగాహన మాత్రమే గాక ఇతరులను గూర్చిన అవగాహన కూడా కలిగియుండాలని నేను ఒప్పించబడ్డాను, ఆ విధంగా మనము అవసరమైన భేదములను విసర్జించి మన మధ్యలో ఫలబరితమైన సంభాషణలను కలిగియుండగలుగుతాము.

క్రైస్తవ వేదాంతశాస్త్రమును గూర్చిన మన అవగాహనను మరియు వేదాంతశాస్త్ర నిర్మాణ ప్రక్రియను సదరు వేదాంతశాస్త్ర సాంప్రదాయములు ఏ విధంగా ప్రభావితము చేస్తాయో తెలుసుకొనవలసిన ప్రాముఖ్యతను మనము చూశాము కాబట్టి, ఇప్పుడు మన మూడవ అంశములోనికి వెళ్దాము: పునరుద్ధరణ చెందిన సాంప్రదాయము. ఈ అంశమును మనము చదవవలసియున్నది ఎందుకంటే ఈ పాఠములు పునరుద్ధరణ చెందిన లేక పునరుద్ధరణ వేదాంతశాస్త్రముగా గుర్తించబడిన వేదాంతశాస్త్ర దృష్టికోణముల ద్వారా బలముగా ప్రభావితము చేయబడతాయి.

## పునరుద్ధరణ సాంప్రదాయము

దురదృష్టవశాత్తు, సంఘము యొక్క ఈ శాఖను గూర్చి నేడు అంత అవగాహన లేదు. కాబట్టి, రానున్న పాఠములలో అర్థవంతముగా సంభాషించునట్లు మీకు సహాయం చేయుటకు, నేను ఈ పాఠములను మీ ముందుంచబోతున్న వేదాంతశాస్త్ర సాంప్రదాయము యొక్క ఆకృతులను మీరు అర్థం చేసుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది.

నేను ఈ విషయములో రూఢిపరచబడ్డాను: వేదాంతశాస్త్ర అధ్యాపకులు తమ సొంత స్వయం-అవగాహనను వ్యక్తపరచునప్పుడు, వారి బోధలను విశ్లేషించి బాధ్యతాయుతముగా వాటికి స్పందించుటకు విద్యార్థులు మరి ఎక్కువగా సన్నద్ధులవుతారు. ఈ పాఠములలో కొన్ని విషయములు మీకు సౌకర్యవంతముగా ఉంటాయి; మరికొన్ని అంత సౌకర్యవంతముగా ఉండవు. వీటిలో కొన్నిటితో మీరు సమ్మతిస్తారు, మరికొన్నిటికి సమ్మతి చూపరు. అయితే, మీ సొంతది కానప్పటికీ ఒక సంఘము యొక్క శాఖలో వేదాంతశాస్త్రమును ఎలా నిర్మిస్తారో చూడడానికి ఈ పాఠములను ఒక అవకాశముగా తీసుకొంటారని ఆశించుచున్నాను.

ఇప్పుడు నేను ఒక విషయమును మాత్రం స్పష్టం చేయాలి. ఒకరు పునరుద్ధరణ వేదాంతశాస్త్రమును ఒప్పుకొనునట్లు చేయుటకు ఈ పాఠములు రూపొందించబడలేదు. నా లక్ష్యము అది కాదు. కొందరు క్రైస్తవులు అంగీకరిస్తారు మరి కొందరు అంగీకరించరు, మరియు చాలా సార్లు ఇలానే జరుగుతుంది. అయితే ఈ పాఠములలో బోధించబడు పలు విషయములను శాసించు అవగాహనను స్పష్టము చేయుటకు మాత్రమే నేను వీటిని ప్రస్తావిస్తాను.

పునరుద్ధరణ సాంప్రదాయము యొక్క ఆకృతులను వివరించుటకు మనము ఈ మూడు విషయాలను చూద్దాము: మొదటిగా, సంఘము యొక్క ఈ శాఖ యొక్క చారిత్రిక ఆరంభములు మరియు అభివృద్ధులు; రెండవదిగా, పునరుద్ధరణ వేదాంతశాస్త్రము యొక్క ధోరణులు; మరియు మూడవదిగా, దాని యొక్క వేదాంతశాస్త్ర వ్యత్యాసములలో కొన్ని. పునరుద్ధరణ సిద్ధాంతము యొక్క ఆరంభములు మరియు అభివృద్ధులను మొదట చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఆరంభములు మరియు అభివృద్ధులు

పునరుద్ధరణ వేదాంతశాస్త్రము అనే పదము ప్రొటెస్టెంట్ పునరుద్ధరణలో నుండి వెలువడింది. అయితే పదహారవ శతాబ్దములోని ప్రొటెస్టెంట్ పునరుద్ధరణలో అనేక వేదాంతశాస్త్ర ఉద్యమాలు ఇమిడియున్నాయి. వీటిలో జర్మనీకి చెందిన లూథరన్లు, జురిచ్ కు చెందిన జ్వింగ్లియన్లు మరియు జెనివకు చెందిన కాల్వినిస్టు వీరిలో ప్రాముఖ్యమైన గుంపులు. విశాలమైన భావనలో ఈ మూడు సంఘములను మనము పునరుద్ధరణ సంఘములని పిలువవచ్చుగాని, "పునరుద్ధరణ" అనే పదము ప్రాథమికంగా మూడవ గుంపుకు, అనగా జాన్ కాల్విన్ యొక్క వేదాంతశాస్త్రము ద్వారా ప్రభావితం చేయబడిన ప్రొటెస్టెంట్లకు ఉపయోగింపబడుతుంది.

ఇప్పుడు సంఘము యొక్క ఈ శాఖ కేవలం జనివకు మాత్రమే పరిమితమైనది కాదు. పునరుద్ధరణ దినములలో, పునరుద్ధరణ చెందిన సంఘములు సువార్త ప్రకటన దృష్టి కలిగి పశ్చిమ ఐరోపా అంతయు మరియు ఇతర స్థలములలో వ్యాపించాయి. కెల్విన్ స్వయంగా ఫ్రాన్స్ దేశమునకు చెందినవాడు, మరియు ఫ్రెంచ్ హుగెనాట్ మూవ్మెంట్ ను నడిపించుటలో అనేకమంది అతని విద్యార్థులు సహాయం చేసారు. వారి ఆరంభ దశాబ్దాలలో ఈ యవ్వన సేవకులు ఎంతో శ్రమపొందారు మరియు హింసింపబడ్డారు. వాస్తవానికి, ఈ యవ్వనులు జెనివ విడచి సంఘ స్థాపన కొరకు ఫ్రాన్స్ వెళ్లినప్పుడు, వారి ఆయువు కాలము అంచనా కేవలం ఆరు నెలలు మాత్రమే. కాని జెనివలోని వేదాంతశాస్త్రము ఎంత బలమైనదిగా ఉండేదంటే ఈ యవ్వనులు మరలా మరలా క్రీస్తు సంఘమును నిర్మించుటకు ఫ్రాన్స్ వెళ్లేవారు.

పునరుద్ధరణ ఉద్యమము ఐరోపా అంతట ఎదుగుట కొనసాగించింది. జర్మనీ, ఫ్రాన్స్, బెల్జియం, హాలండ్, హంగేరి మరియు ఇతర దేశములలో సంఘములు వందల కొలది పుట్టుకొచ్చాయి. ఆరంభ కాంటినెంటల్ పునరుద్ధరణ వేదాంతశాస్త్రములోని కొన్ని సఫలతలను ఇక్కడ ప్రస్తావించవలసియున్నది.

1561 యొక్క బెల్జిక్ ఒప్పుకోలు 1563 యొక్క హెడెల్బెర్గ్ క్రైస్తవ మత హితోపదేశము: సంఘము యొక్క పునరుద్ధరణ శాఖలో వీటికి గొప్ప ప్రాముఖ్యత ఉన్నది. జెనివలో బోధించిన వేదాంతశాస్త్ర వ్యవస్థకు ఇవి ఆరంభ ప్రతీకలుగా ఉన్నాయి.

ఐరోపా ఖండములో డచ్ రిఫార్మ్డ్ చర్చి ఈ పునరుద్ధరణ పరంపరకు ఒక బలమైన శాఖగా ఉన్నది. అర్మెనియన్ వివాదముతో వ్యవహరించుటకు 1618 నుండి 1619లో కూడుకొనిన సైనోడ్ అఫ్ డార్ట్ వాటిలో ఒక ప్రఖ్యాతిగాంచిన శాఖ. సైనోడ్ ద్వారా ప్రచురించబడిన కేనన్స్ ఆఫ్ డార్ట్, కెల్వినిజం యొక్క ఐదు బిందువులు అని నేడు మనము పిలచుకొనే పునరుద్ధరణ సిద్ధాంతములకు ప్రఖ్యాతిగాంచిన ఆకారముగాను సమర్థనగాను ఉన్నాయి.

ఈ పునరుద్ధరణ సాంప్రదాయము బ్రిటిష్ ఐల్స్ లో విరివిగా వ్యాపించింది. 1505 నుండి 1572 మధ్య కాలంలో నివసించిన జాన్ నాక్స్ జనివలో అధ్యయనం చేసి స్కాట్లాండ్ లో పునరుద్ధరణ మరియు ప్రెస్బిటేరియన్ సంఘాలను నిర్మించుటకు తిరిగి వచ్చాడు. ఆ కాలము మొదలుకొని 1560 యొక్క స్కాట్స్ కన్ఫెషన్ ఒక ప్రఖ్యాతిగాంచిన ప్రతు అయ్యింది. పునరుద్ధరణ ఇంగ్లాండ్ లో కూడా స్థాపించబడింది, మరియు అక్కడ ఇతర గుంపులతో కలసి ప్యూరిటన్లు 1646లో వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ అఫ్ ఫెయిత్ ను మరియు 1647 నుండి 1648 మధ్య కాలములో పెద్ద మరియు చిన్న క్రైస్తవ మత హితోపదేశములను రూపొందించారు. వెస్ట్మినిస్టర్ స్టాండర్డ్స్ అని పిలువబడిన ఈ ప్రతులు నేడు కూడా అనేక పునరుద్ధరణ

సంఘములలో ఉపయోగించబడుతున్నాయి. బ్రిటిష్ ఐల్స్ కు చెందిన అనేక బాప్టిస్టు గుంపులు కూడా తమను తాము పునరుద్ధరణ సాంప్రదాయములో భాగములో పరిగణించుకొని, 1644లో మొదటిగా ప్రచురించబడిన లండన్ బాప్టిస్ట్ కన్ఫెషన్ వంటి ప్రతులలో తమ విశ్వాసమును వ్యక్తపరచారు.

పునరుద్ధరణ సాంప్రదాయము ప్రపంచములోని ఇతర భాగములకు కూడా వ్యాపించింది. ఆంగ్ల ప్యూరిటన్లు మరియు తరువాత స్కాటిష్ ప్రెస్బిటేరియన్లు దీనిని ఉత్తర అమెరికాకు బలముగా తెచ్చారు. మరియు మిషనరీ కృషి దీనిని ఆఫ్రికా, ఇండోనేషియా, దక్షిణ తూర్పు ఆసియా మరియు దక్షిణ అమెరికాలలోని అనేక భాగములకు కూడా తీసుకొని వెళ్లింది.

ఇప్పుడు, దాని చరిత్రలోని ప్రతి మెట్టులోను అనేక అభివృద్ధులు పునరుద్ధరణ వేదాంతశాస్త్రమునకు కొన్ని ప్రత్యేక లక్షణములను ఇచ్చాయి. సంఘము యొక్క ఇతర శాఖలలో వలెనే, పునరుద్ధరణ సంఘములలో కూడా కొన్ని గంభీరమైన వైఫల్యాలు మరియు మతభ్రష్టత్వములు ఉండినవి. క్రీస్తు శరీరములోని ఈ భాగములో నేడు కూడా సమస్యలు ఉన్నాయి. అయితే నేడు సచేతన బైబిలు ఆధారమైన పునరుద్ధరణ వేదాంతశాస్త్రము లోకములోని ప్రతి మూలన బోధించబడుతుంది మరియు ప్రజలు దానిని అనుసరించి జీవిస్తున్నారు.

ఆయన వ్రాసిన పుస్తకమైన కెల్విన్ ఇన్ కాంటెక్స్ట అనే పుస్తకములో పునరుద్ధరణ చరిత్రకారుడైన డేవిడ్ స్టెయిన్మెట్జ్ ఈ విధంగా వ్రాసాడు:

> నాలుగు వందల సంవత్సరముల కంటే ఎక్కువ కాలం పాటు కెల్విన్ ఐరోపా మరియు అమెరికాలోని అనేక తరముల వారిని మరియు వారు మతమును గూర్చి ఆలోచించిన విధానమును, వారి రాజకీయ సంస్థలను నిర్మించిన విధానమును, చిత్తరువులను చూసిన విధానమును, పద్యములు మరియు మ్యూజిక్ ను వ్రాసిన విధానమును, ఆర్థిక అనుబంధములను నిర్మించిన విధానమును, లేక భౌతిక భూగోళమును శాసించిన నియమాలను బయలుపరచుటలో పడిన పాట్లను ప్రభావితం చేశాడు.

ఇప్పుడు మనము సంఘము యొక్క పునరుద్ధరణ శాఖ యొక్క చరిత్రను గూర్చి కొంత వరకు నేర్చుకొన్నాము కాబట్టి, ఇప్పుడు దాని యొక్క వేదాంతశాస్త్ర ధోరణులను చూద్దాము.

## ధోరణులు

క్రైస్తవ సాంప్రదాయములలో ధోరణులను గూర్చి మనము ముందు చేసిన చర్చల ఆధారంగా, పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలు దేనికి ఎక్కువ విలువ ఇస్తారు అని మనము అడగవలెను:ఆర్థోడాక్సి, ఆర్థోప్రాక్సిస్, లేక ఆర్థోపాథోస్? శతాబ్దాల తరబడి కొన్ని అరుదైన సందర్భాలు మినహా, పునరుద్ధరణ సాంప్రదాయము ప్రాథమికంగా ఆర్థోడాక్సి మీద ఉద్ఘాటన ఉంచిందని, మరియు రెండవదిగా ఆర్థోప్రాక్సిస్ మీద వక్కాణించినదని స్పష్టమవుతుంది. కొందరు ప్యూరిటన్ రచయితలను మినహాయిస్తే, ఆర్థోపాథోస్ మీద ఎక్కువ ధ్యాస ఉంచబడలేదు.

ఆర్థోడాక్సి మరియు ఆర్థోప్రాక్సిస్ మీద ఈ ద్వంద్వ ఉద్ఘాటన ప్రపంచములో నేటికి కూడా అనేక చోట్ల ఉపయోగించబడుతున్న వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం యొక్క మూడవ ప్రశ్నకు జవాబులో మనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చూడవచ్చు. "లేఖనములు నియమానుసారంగా ఏమి బోధిస్తాయి?" అనే ప్రశ్నకు జవాబుగా, కేటకిజం ఈ క్రింది విధంగా స్పందిస్తుంది: "దేవుని గూర్చి ఒక వ్యక్తి ఏమి నమ్మవలెనో మరియు మానవుని నుండి దేవుడు ఏ బాధ్యతను ఆశించుచున్నాడో లేఖనములు ప్రాథమికంగా బోధిస్తాయి."

ఈ చిన్న క్రైస్తవ హితోపదేశము లేఖన బోధను ఆర్థోడాక్సి మరియు ఆర్థోప్రాక్సిస్ మాటలలో క్రోడీకరిస్తుంది. మొదటిగా, "దేవుని గూర్చి మనము ఏమి నమ్మాలి." ఇది సరైన సిద్ధాంతము లేదా ఆర్థోడాక్సి. మరియు రెండవది, "దేవుడు మానవుని నుండి ఏమి కోరుచున్నాడు." ఈ కథనము మన ధ్యాసను ప్రాథమికంగా ఆర్థోప్రాక్సిస్, అనగా సరైన పనిని చేయుట వైపుకు మళ్లిస్తుంది. అనేక విధాలుగా, క్రైస్తవ హితోపదేశము యొక్క రెండింతల ఉద్ఘాటన అయిన సిద్ధాంతము మరియు బాధ్యత సంఘము యొక్క పునరుద్ధరణ శాఖలోని ముఖ్యమైన అంశములను రూపొందిస్తుంది మరియు ప్రతిబింబిస్తుంది. హితోపదేశము యొక్క జవాబులో కనిపించనిది ఏమనగా దేవుడు మరియు ఆయన నిబంధన జనుల మధ్య దేవుని వాక్యము నిర్మించు అనుబంధము లేక భావనాత్మక బంధము యొక్క ప్రస్తావన.

పునరుద్ధరణ సాంప్రదాయములో ఉన్న క్రైస్తవులు చాలా సార్లు "గడ్డకట్టిన ఎన్నుకొనబడినవారు" అని పిలువబడుటలో ఆశ్చర్యం ఏమైనా ఉందా? ఆర్థోపాథోస్ యొక్క ఆచరణాత్మక బహిష్కారము కొరకు సిద్ధాంతము మరియు బాధ్యతను ఉద్ఘాటించునప్పుడు, సిద్ధాంతము మీద వక్కాణింపు మనలను జ్ఞానవాదమునకు నడిపిస్తుంది మరియు బాధ్యత మీద మన ఉద్ఘాటింపు చట్టవాదమునకు నడిపిస్తుంది. ఆర్థోడాక్సి మరియు ఆర్థోప్రాక్సిస్ పునరుద్ధరణ వేదాంతశాస్త్రము యొక్క స్వాభావిక ధోరణులైయున్నాయి, మరియు క్రీస్తు శరీరములోని ఈ భాగమునకు ఇవి బలములుగాను మరియు బలహీనతలుగాను ఉన్నాయి. మరియు మేలుకైనా లేక కీడుకైనా, ఈ పాఠములలో ఇవి బలములుగాను మరియు బలహీనతలుగాను మరలా మరలా ప్రత్యక్షమవుతాయి.

ఇప్పుడు, పునరుద్ధరణ సాంప్రదాయము వేదాంతశాస్త్రములోని ఇతర విషయముల కంటే ఎక్కువగా సిద్ధాంతము మీద ఉద్ఘాటన పెడుతుంది కాబట్టి, పునరుద్ధరణ సిద్ధాంతమును గూర్చి ఎక్కువ అవగాహన పొందుటకు దాని యొక్క ప్రాముఖ్యమైన సిద్ధాంత భిన్నత్వములను అధ్యయనం చేయుట ఉత్తమమైన మార్గము అనే విషయం మనకు ఆశ్చర్యం కలిగించనవసరం లేదు. ఈ సమర్పణలను అర్థము చేసుకొనుట ఈ పాఠములలో ఇవ్వబడిన దృష్టికోణాలను మరింత స్పష్టముగా విశ్లేషించుటకు సహాయపడుతుంది.

## విశేషతలు

సంఘము యొక్క ఈ శాఖకు ప్రత్యేకించబడిన నాలుగు సిద్ధాంత స్థానములను మనము ప్రస్తావించుదాము: మొదటిది, పునరుద్ధరణ యొక్క సోలస్ అని పిలువబడినది; రెండవది, లేఖనము యొక్క ఐక్యత; మూడవది, దేవుని సిద్ధాంతము; మరియు నాల్గవది, క్రైస్తవ్యము మరియు మానవ సంస్కృతి మధ్య ఉన్న అనుబంధమునకు ఒక ప్రత్యేకించబడిన పద్ధతి. పునరుద్ధరణ యొక్క సోలస్ ను గూర్చిన పునరుద్ధరణ ఆలోచనను మొదటిగా మనము చూద్దాము.

## పునరుద్ధరణ యొక్క సోలస్

ఇతర ప్రొటెస్టెంట్ వారితో పాటు, "ది సోలస్" అని పిలువబడిన సిద్ధాంతముల సమూహమును పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలు రూఢిపరచారు. ఈ సిద్ధాంతములన్ని సాంప్రదాయికముగా " సోల," అనగా "ఒకే" లేక "మాత్రమే," అనే మాటను కలిగియున్న లాటిన్ కథనములలో క్రోడీకరింపబడినవి. చాలా మంది ఇవాంజెలికల్ క్రైస్తవులు వీటిలో కొన్నిటిని గూర్చియైనా వినియుంటారు: సోల స్క్రిప్చుర, అనగా "లేఖనము మాత్రమే"; సోలొ క్రిస్టోస్ అనగా "క్రీస్తు మాత్రమే"; సోల ఫిడే, అనగా "విశ్వాసము మాత్రమే"; సోల గ్రేషియ అనగా "కృప మాత్రమే"; మరియు సోలి డియో గ్లోరియ అనగా "దేవునికి మాత్రమే మహిమ."

సోల స్క్రిప్చుర అనగా లేఖనము మాత్రమే నిష్కళంకమైన విశ్వాస మరియు జీవన నియమము అనే సిద్ధాంతము. లేఖనములతో పాటుగా సంఘముకు కూడా ఎనలేని సాంప్రదాయము ఉన్నదని మరియు అది ఎక్యుమినికల్ సభల ద్వారా లేక పోప్ ద్వారా వ్యక్తపరచబడవచ్చునని నమ్ము రోమన్ కాథలిక్ నమ్మకమునకు ఇది భిన్నముగా ఉన్నది.

దేవునికి మానవునికి మధ్య కేవలం యేసు క్రీస్తు మాత్రమే మధ్యవర్తియైయున్నాడని సోలొ క్రిస్టోస్ ఉద్ఘాటిస్తుంది, మరియు ఇది మధ్యవర్తిత్వం కొరకు పరిశుద్ధుల వైపు లేక మరియ వైపు చూచువారికి భిన్నముగా ఉన్నది. క్రీస్తు మాత్రమే ఏకైక రక్షకుడు, పాప క్షమాపణ కొరకు మరియు దేవుని ఉగ్రత నుండి తప్పించుకొనుటకు పాపుల కొరకు ఏకైక మార్గము ఆయనే.

సోల ఫిడే, లేక "విశ్వాసము మాత్రమే," అనగా విశ్వాసము ద్వారా మాత్రమే, మరియు మానవ కృషి లేక మానవ క్రియలు వంటి ఇతర మార్గములలో గాక, దేవుడు విశ్వాసులను నీతిమంతులుగా ఎంచుతాడు అనే సిద్ధాంతమైయున్నది.

సోల గ్రేషియ, "కృప మాత్రమే," అనేది దేవుడు మనకు రక్షణ ఆశీర్వాదమునిచ్చు మార్గమును వివరిస్తుంది. నిత్యత్వమంతటి నుండి దేవుడు ఆయన ఎన్నుకొనిన ప్రజలకు కృపను అనుగ్రహిస్తాడు. క్రీస్తు యోగ్యత ఆధారంగా ఆయన ఉచితముగా మనలను నీతిమంతులుగా తీర్చుతాడు మరియు ఆ యోగ్యతను ఆయన మన ఖాతాలో జమ చేస్తాడు. మన రక్షణలో సహాయపడు వ్యక్తిగత యోగ్యత మనకు లేదు అని సోల గ్రేషియ ఉద్ఘాటిస్తుంది. రక్షణ ప్రక్రియ అంతా, అనగా నిత్య ఎంపిక నుండి నిత్య మహిమ వరకు, కేవలం దేవుని కృప మీద మాత్రమే ఆధారపడియున్నది.

సోలి డియో గ్లోరియ, అనగా "దేవునికి మాత్రమే మహిమ," అనేది సృష్టి మరియు సృష్టిలోని కార్యములన్ని కూడా తుదకు దేవునికి మాత్రమే మహిమను తెచ్చుటకు రూపొందించబడియున్నవి అనే సిద్ధాంతమైయున్నది. మానవుల యొక్క యోగ్యతకు కొంత గుర్తింపునిస్తూ దేవునికి మాత్రమే చెందవలసిన ఘనతను దారిమళ్లించుటకు ప్రయత్నించిన సిద్ధాంతములన్నిటిని వ్యతిరేకించుటకు పునరుద్ధరణ కర్తలు ఈ నినాదమును ఉపయోగించారు.

లేఖనము యొక్క అధికారము మీద దృష్టిపెట్టు సోల స్క్రిప్చుర యొక్క సిద్ధాంతమును మనము ముందుగానే ప్రస్తావించినప్పటికీ, పునరుద్ధరణ సాంప్రదాయము సంఘము యొక్క ఇతర శాఖల కంటే పాత క్రొత్త నిబంధనల యొక్క ఐక్యతను గూర్చిన దాని ఆలోచనలో పూర్తిగా భిన్నముగా ఉన్నదని మనము గుర్తించుట ప్రాముఖ్యమైన విషయము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## లేఖనము యొక్క ఐక్యత

ఆధునిక చరిత్రలో, ఉత్తర అమెరికాలోని ఇవాంజెలికల్ విశ్వాసులకు మరియు అమెరికాకు చెందిన మిషనరీల యొక్క ప్రభావము బలముగా ఉన్న ప్రపంచములోని ఇతర ప్రాంతములలో, ప్రక్రియా రూపక దైవిక ప్రత్యక్షత వాదము (డిస్పెన్సేషనలిజం) అను ఉద్యమము యొక్క ఒక రూపమును అనుసరించుట సామాన్యమైపోయింది. ఇప్పుడు, స్పష్టము చేయుటకు, నేటి యుగములో అనేక రకముల డిస్పెన్సేషనలిజములు ఉన్నాయి, అయితే వీటిలోని ఒక ప్రాముఖ్యమైన సామాన్యత ఏమనగా పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలకు మధ్య ఉన్న ముఖ్యమైన విభజనము. సాధారణంగా పాత నిబంధన ధర్మశాస్త్రముగాను, మరియు క్రొత్త నిబంధన సువార్తగాను పరిగణించబడుతుంది. పాత నిబంధన కార్యముల మీద ఉద్ఘాటన పలుకుతుంది, మరియు క్రొత్త నిబంధన కృప మీద. పాత నిబంధన కేవలం తీర్పును తెచ్చునదిగా వీక్షించబడినది, అయితే క్రొత్త నిబంధన రక్షణను తెచ్చునదిగా వీక్షించబడింది.

నేను ఏడు సంవత్సరముల బాలునిగా ఉన్నప్పుడు మా సండే స్కూల్ టీచర్ చెప్పిన ఈ మాట నాకు ఇప్పటికీ జ్ఞాపకమున్నది, "అబ్బాయిలు మరియు అమ్మాయిలు, మీరు క్రొత్త నిబంధన యుగములో నివసించుచున్నందుకు మీకు సంతోషముగా లేదా? పాత నిబంధనలో దేవుడు క్రూరునిగాను కోపిష్టిగాను ఉన్నాడు, అయితే ఇప్పుడు ఆయన ఎంతో దయ మరియు ప్రేమ గలిగినవానిగా ఉన్నాడు. అప్పట్లో, ప్రజలు తమ రక్షణను సంపాదించుకోవలసివచ్చేది. అయితే ఇప్పుడు మనము కృప ద్వారా దానిని పొందుకొనుచున్నాము." ఎంతో కొంత మేరకు, ఎక్కువ మంది ఇవాంజెలికల్ విశ్వాసులు నేడు నా చిన్న నాటి అధ్యాపకురాలు కలిగియున్న అభిప్రాయములే కలిగియుంటారు.

దీనికి భిన్నంగా, పునరుద్ధరణ సాంప్రదాయము బైబిలుయంతటిని ఒక ఐక్య వేదాంతశాస్త్రముగా పరిగణిస్తుంది. పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన ఒకదానితో ఒకటి వ్యతిరేకముగా లేవు. ధర్మశాస్త్రము పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన రెంటిలోను ఉన్నది. సువార్త రెండు నిబంధనలలోను ఉన్నది. సత్క్రియలు రెండు నిబంధనలలో అవసరమైయున్నవి. దైవిక కృప రెండు నిబంధనలలోను రక్షణను తెచ్చునది. తీర్పు పాత మరియు క్రొత్త నిబంధనలలో ఉన్నది, మరియు రక్షణ కూడా పాత మరియు క్రొత్త నిబంధనల రెంటిలోను కలిగినది. అయితే, ఇప్పుడు, ఈ రెండు నిబంధనల మధ్య భేదములు కూడా ఉన్నాయిగాని, అవి కేవలం వాటి యొక్క ప్రగతికి సంబంధించినవి మాత్రమే. అనగా, అవి ఆరంభ స్థాయిల నుండి తదుపరి స్థాయిల వరకు బైబిలు విశ్వాసము యొక్క అభివృద్ధులకు అవి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి — అయినను అది ఒకే విశ్వాసమైయున్నది.

పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనకు మధ్య ఉన్న భేదములను జాగ్రత్తగా పరిగణించినప్పుడు, మనము వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్ యొక్క ఏడవ అధ్యాయము ఆరవ భాగము ద్వారా మనము ఈ తీర్పుకు రావచ్చు, పాత మరియు క్రొత్త నిబంధనలు "సత్తాలో వేరుగా కృపకు రెండు నిబంధనలు కావుగాని పలు యుగముల క్రింద ఉన్న ఒకే మరియు అదే నిబంధనలైయున్నాయి."

ఇప్పుడు స్పష్టముగా ఉండుటకు, లేఖనము యొక్క ఐక్యత మీద ఈ వక్కాణము పునరుద్ధరణ వేదాంతశాస్త్రములో కొన్ని తప్పిదములకు కూడా దారితీసింది; కొన్ని సార్లు పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనకు మధ్య కావలసినంత విభజనను చూపకపోవుట. అయినను, బైబిలు యొక్క ఐక్యత మీద



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వక్కాణము పునరుద్ధరణ వేదాంతశాస్త్రము యొక్క గొప్ప బలములలో ఒకటైయున్నది. మన వేదాంతశాస్త్రమును ఎలా నిర్మించాలి అని మనము అన్వేషించుచుండగా ఈ పాఠములలో మనము పాత నిబంధన కంటే ఎక్కువగా క్రొత్త నిబంధనను ఉపయోగిస్తాము. కేవలం క్రొత్త నిబంధనతో మాత్రమేగాక బైబిలు అంతటికి సయోధ్యగా ఉన్న వేదాంతశాస్త్రమును నిర్మించుట మన లక్ష్యమైయుంటుంది. ఈ అధ్యయనముల మీద పునరుద్ధరణ సిద్ధాంతము యొక్క ప్రభావము ఈ విధముగా ఇంచుమించు ప్రతి మలుపులోను కనిపిస్తుంది.

మూడవ స్థానములో, సోలి డియో గ్లోరియ పై వక్కాణము చూపుటకు తోడుగా, పునరుద్ధరణ వేదాంతశాస్త్రము దేవుని సిద్ధాంతము మీద ప్రత్యేకమైన ఉద్ఘాటనను చూపుతుంది.

## దేవుని సిద్ధాంతము

చారిత్రికముగా మాట్లాడితే, పునరుద్ధరణ వేదాంతశాస్త్రము దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టతకు మరియు అంతర్ వ్యాప్తికి మధ్య సమతుల్యమైన ఆసక్తిని చూపుతుంది. వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ అఫ్ ఫెయిత్ వలె పునరుద్ధరణ ప్రమాణములు దేవుని యొక్క నిత్య స్వతంత్ర శ్రేష్ట నియమములు మరియు దేవుని యొక్క అంతర్ వ్యాపి దైవకృతములను రెంటిని గూర్చి బలముగా మాట్లాడతాయి. పునరుద్ధరణ వేదాంతశాస్త్రములో ఈ చారిత్రిక సమతుల్యత బైబిలు దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టత మరియు అంతర్ వ్యాప్తియతను వర్ణిస్తున్న సత్యమును ప్రతిబింబిస్తుంది. కొన్ని లేఖన భాగములలో, ఆయన అన్నిటి కంటే దూరముగాను, ఎత్తుగాను, అందనివానిగాను స్వతంత్రునిగాను ఉన్నవానిగా ఆయన చూపబడ్డాడు. మరి కొన్ని లేఖన భాగములలో, లేఖనములు ఆయనను గూర్చి ఒక అంతర్ వ్యాప్తి కలిగిన, సమీపముగా ఉన్న మరియు చరిత్రలో దగ్గరగా పాలివాడైయున్న, ముఖ్యముగా ఆయన ప్రజలతో పాలివాడైయున్నాడని చెప్పబడుతుంది.

అయినను, ఇతర క్రైస్తవ సాంప్రదాయములతో పోల్చితే, దేవుని సర్వ వ్యాప్యత కంటే కూడా దేవుని స్వతంత్ర శ్రేష్టత మీద ఉద్ఘాటన చూపుట పునరుద్ధరణ వేదాంతశాస్త్రము యొక్క ధోరణియైయున్నది. ఇతర క్రైస్తవ సాంప్రదాయములు దేవుని సమీపత్వమునకు అనుబంధం కలిగిన దైవిక గుణములైన దేవుని దయ, కరుణ, ప్రేమ, ఆయన మృదుత్వము, ఆయన సహనము మరియు ఆయన సన్నిధి మీద ఎక్కువ వక్కాణము పలుకుతాయి. ఇప్పుడు, పునరుద్ధరణ వేదాంతశాస్త్రము ఈ దైవిక లక్షణములను రూఢిపరుస్తుందిగాని, దేవుని స్వతంత్ర శ్రేష్టతకు అనుబంధము కలిగిన ఇతర గుణములైన ఆయన నిత్యత్వము, ఆయన మారనితనము, ఆయన సార్వభౌమత్వము, ఆయన స్వయం-ఉనికి, ఆయన సర్వశక్తిమత్వము, ఆయన సర్వవ్యాపత్వముల మీద ఎక్కువ ఉద్ఘాటన చూపుతుంది.

ఉదాహరణకు, వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం దేవుని గూర్చి ఇస్తున్న పునరుద్ధరణ నిర్వచనమును ఒకసారి వినండి. “దేవుడు అంటే ఏమిటి?” అనే నాల్గవ ప్రశ్నకు స్పందనగా, క్రైస్తవ హితోపదేశము ఈ విధంగా జవాబిస్తున్నది, “దేవుడు ఆత్మయైయున్నాడు, ఆయన సొంత మూర్తిమత్వము, జ్ఞానము, శక్తి, పరిశుద్ధత, న్యాయము, మంచితనము, మరియు సత్యములో పరిమితులులేని, నిత్యమైన మరియు మార్పులేనివానిగా ఉన్నాడు.” ఈ జవాబు సత్యమైయున్నది. ఇది లేఖన ఆధారమైయున్నది. కాని ఇది స్పష్టముగా దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టతకు సంబంధించిన గుణాలను, అనగా అన్నిటి కంటే అందరి కంటే ఆయనను ఉన్నతముగా చేయు గుణములను వక్కాణిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

1920లు మొదలుకొని ఉత్తర అమెరికా మరియు ఇంగ్లాండ్ లోని అనేక భాగములలో పునరుద్ధరణ వేదాంతశాస్త్రము యొక్క ఉజ్జీవము మొదలైయ్యిందని గ్రహించుట ఎంతో ప్రాముఖ్యమైయున్నది. పునరుద్ధరణ వేదాంతశాస్త్రము పేరు క్రింద అనేక క్రొత్త డినామినేషన్లు, సెమినరీలు, మరియు కాలేజీలు పుట్టుకొచ్చాయి. అనేక సందర్భాలలో, ఈ నూతన-కెల్విన్ వాద ఉద్యమాలలోని సభ్యులు దైవిక స్వతంత్ర శ్రేష్టత, లేక దేవుని సార్వభౌమత్వమును గూర్చి ఎంతగా ఉద్ఘాటించారంటే వారు దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టత మరియు ఆయన సర్వ వ్యాప్తి మధ్య ఉన్న బైబిలు సంబంధమైన మరియు విశ్వాస ప్రమాణ అనుసారమైన సమతుల్యతను ఆచరణాత్మకముగా తృణీకరించారు. "దేవుడు ఆజ్ఞాపించాడు కాబట్టి మాత్రమే మనము ప్రార్థన చెయ్యాలి లేక సువార్త ప్రకటించాలని," క్రైస్తవులు చెబుతున్నప్పుడు మీరు వింటే, ఖచ్చితముగా మీరు మితిమీరిన నూతన-కెల్విన్ వాదులను ఎదుర్కొనుచున్నారని గుర్తుపట్టవచ్చు. ఒక వేదాంతశాస్త్రవేత్త చెప్పు ప్రతి మాట దేవుని యొక్క సార్వభౌమత్వమునకు సంబంధించినదైనప్పుడు, అది సాధారణంగా మితిమీరిన అభిప్రాయమును ప్రతిబింబిస్తుంది. మానవ నిర్ణయము మరియు ప్రపంచ చరిత్ర అనేవి అంతగా ప్రాముఖ్యమైనవి కావని వేదాంతశాస్త్రవేత్తలు మాట్లాడుటను మీరు వినినప్పుడు, అది బైబిలు మరియు చారిత్రిక పునరుద్ధరణ వేదాంతశాస్త్రము యొక్క బోధల నుండి దారి తప్పిపోయిన నూతన-కెల్విన్ వాదం అయ్యుండవచ్చు.

అయినను, ఇతరులతో పోల్చుకుంటే, చారిత్రిక పునరుద్ధరణ వేదాంతశాస్త్రము కూడా దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టతను గూర్చి ఎక్కువగా వక్కాణించినది, ముఖ్యముగా సొటేరియాలజి, అనగా రక్షణ సిద్ధాంతములో. రక్షణ అనేది నిత్యత్వము నుండి నిత్యత్వము వరకు కలుగునది అని, అది పూర్తిగా దేవుని సార్వభౌమ కృప మూలముగానే కలుగుతుందని పునరుద్ధరణ వేదాంతశాస్త్రము వక్కాణిస్తుంది. దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టతను మితిమీరిన స్థాయికి తీసుకొనువెళ్లు అవకాశం ఉన్నప్పటికీ, దానిని గూర్చిన సరైన అవగాహన క్రైస్తవ వేదాంతశాస్త్రములోని అనేక అంశములను సరిగా వివరిస్తుంది, మరియు తద్వారా ఈ పాఠములను అది కొన్ని దిశలలో నడిపిస్తుంది.

సంఘము యొక్క పునరుద్ధరణ శాఖ యొక్క మరొక విశేషత ప్రస్తావించవలసియున్నది, అది క్రైస్తవ్యము మరియు సంస్కృతి మధ్య ఉన్న సంబంధమును గూర్చిన అభిప్రాయము.

### మానవ సంస్కృతి

జెనివలో కెల్విన్ యొక్క దినముల నుండి, పునరుద్ధరణ సాంప్రదాయము ఈ విషయములను గూర్చి ఒక స్థిరమైన అభిప్రాయమును కలిగియున్నది. ఈ విశేష అభిప్రాయమును క్రోడీకరించుటకు క్రైస్ట్ అండ్ కల్చర్ అనే ఆయన పుస్తకములో రిచర్డ్ నైబర్ సృష్టించిన వర్గీకరణ విధానమును అనుసరించుట ఒక మార్గముగా ఉన్నది. ఈ పుస్తకములో, నైబర్ సంస్కృతి పట్ల పలు క్రైస్తవ గుంపుల అభిప్రాయములను సేకరించి వాటిని ఐదు ముఖ్యమైన గుంపులుగా విభజించాడు. సంస్కృతి చెడ్డది కాబట్టి క్రైస్తవులు దానిని విసర్జించాలి అనే అభిప్రాయము కొరకు నైబర్ "సంస్కృతికి వ్యతిరేకముగా క్రీస్తు" అనే శీర్షికను ఉపయోగించాడు. వేరుచేయబడిన ఉద్యమాలైన మధ్యకాల సన్యాస క్రమములు మరియు ఆధునిక అమిష్ మరియు మెనోనైట్ సమాజములు ఈ అభిప్రాయము కలిగిన ప్రసిద్ధిగాంచిన గుంపులు.

సంస్కృతిని ప్రాథమికంగా రూఢిపరచి ప్రపంచములో ఉన్న విషయములలో క్రీస్తును చేర్చుటకు ప్రయత్నించు అభిప్రాయములను వివరించుటకు నైబర్ "సంస్కృతికి చెందిన క్రీస్తు" అనే శీర్షికను ఉపయోగించాడు. ఈ పద్ధతిని అనేక ఆధునిక ప్రొటెస్టెంట్ ఉదారవాద సంఘాలలో చూడవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

"సంస్కృతికి వ్యతిరేకముగా క్రీస్తు" మరియు "సంస్కృతికి చెందిన క్రీస్తు" అను ఈ రెండు తీవ్రతలకు మధ్య, నైబర్ క్రీస్తును మరియు మానవ సంస్కృతిని సమాధానపరచుటకు అనేక మార్గములను ఉపయోగించు మూడు అభిప్రాయములను వివరించాడు. "సంస్కృతికి పైన క్రీస్తు" అనే అభిప్రాయము క్రీస్తు మరియు లోకము మధ్య ఒక సంయోగమును తీసుకొనివచ్చుటకు ప్రయత్నిస్తుంది; "క్రీస్తు మరియు సంస్కృతి ఒకదానికొకటి విరుద్ధము" అనే అభిప్రాయము క్రీస్తు మరియు లోకము మధ్య ద్వంద్వవాదమును చూపుటకు ప్రయత్నిస్తుంది; మరియు "సంస్కృతిని మార్చగల క్రీస్తు" అనే అభిప్రాయము క్రైస్తవ్యము సంస్కృతి మీద ప్రభావము చూపి కొన్ని విధాలుగా సంస్కృతులను బైబిలు విలువలకు అనుగుణంగా "మార్చాలనే" అభిప్రాయమును కలిగియున్నది. నైబర్ అభిప్రాయం ప్రకారం, పునరుద్ధరణ ఈ చివరి విభాగమునకు చెందినదిగా ఉన్నది. ఇప్పుడు, అనేక సమయాలలో పునరుద్ధరణ సాంప్రదాయము ఈ దృష్టికోణమును అనేక మార్గములలో ఆచరణలో పెట్టింది.

దుఃఖకరముగా, ఈ కృషిలో కొంత ఐరోపా వలస రాజ్య వాదమునకు దగ్గర సంబంధము కలిగినదిగా ఉన్నది. కాని గతంలో ఈ మార్పు తెచ్చు విధానము యొక్క కొన్ని సామన్య అనుకూల ఉదాహరణలు కూడా ఉన్నాయి. సాధారణంగా, క్రీస్తు మానవ సంస్కృతులను మార్చాడు అనుటకు కొన్ని సానుకూల ఉదాహరణలుగా మేము ప్యూరిటన్ ఇంగ్లాండ్ మరియు ప్యూరిటన్ అమెరికా, మరియు హాలండ్ లో అబ్రహం కుయిపర్ యొక్క కృషిని ఎక్కువగా ఉపయోగిస్తాము. ఈ సన్నివేశాలన్నిటిలో, సంస్కృతిని గూర్చి సామాన్య పునరుద్ధరణ స్థానమును ఈ క్రింది విధంగా క్రోడీకరించవచ్చు: దేవుడు మొదట మానవులను చేసి మనలను ఏదెను తోటలో ఉంచినప్పుడు, ఆయన మానవులకు ఒక సాంస్కృతిక ఆజ్ఞను ఇచ్చాడు — ఆది. 1:28లో ఉన్న ఆ సుపరిచితమైన మాటలు:

> **మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి, భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి. సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:28).**

లోకములో దేవుని యొక్క రాయబారులుగా పని చేయుటకు, దేవుని మహిమ కొరకు భూమిని దానిలోని సమస్తమును నియంత్రించుటకు ఆదాము హవ్వలు పిలువబడిరి. పునరుద్ధరణ ఆలోచన ప్రకారం, ఈ సాంస్కృతిక ఆజ్ఞ అనేది వేరుచేయబడలేదు; ఇది మిగతా లేఖన భాగము ద్వారా రూఢిపరచబడింది. వాస్తవానికి, క్రీస్తు ఆయన సంఘమునకు ఇచ్చిన సువార్త ఆజ్ఞ దేవుని ప్రజలను పాపము నుండి విమోచించుటకు తద్వారా ఈ సాంస్కృతిక ఆజ్ఞ నెరవేర్చబడుటకు రూపొందించబడింది.

ఈ కారణము చేత, జీవితములోని ప్రతి కోణము క్రీస్తు యొక్క ప్రభుత్వము క్రిందికి తీసుకొనిరాబడాలని పునరుద్ధరణ వేదాంతశాస్త్రము కోరుతుంది. జీవితము యొక్క కొన్ని భాగములు మతపరమైనవి మరికొన్ని లౌకికమైనవను ఆలోచనను పునరుద్ధరణ వేదాంతశాస్త్రము తిరస్కరిస్తుంది. ఈ ఆలోచన ప్రకారంగా, జీవితమంతా మతపరమైనది మరియు అది నిజమైన లేక అబద్ధ మతము ద్వారా నియంత్రించబడుతుంది. కళా, విజ్ఞానము, చట్టము, రాజకీయము, వ్యాపారము, కుటుంబము మరియు విద్యాలయము — మానవ సంస్కృతిలోని ప్రతి భాగము దేవుని వాక్యమును గౌరవించు విధముగాను మరియు దేవునికి మహిమను తెచ్చు విధముగాను పూర్తిచేయబడాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మీ వేదాంతశాస్త్రమును కట్టుట అను అంశము మీద ఈ పాఠములలో మీరు పాలుపంచుకొనుచుండగా, కొన్ని అంశములు మీకు సుపరిచితముగా ఉండవచ్చు మరికొన్ని క్రొత్తగా ఉండవచ్చు. చాలా సందర్భాలలో, మిమ్ము మీరు పునరుద్ధరణ వేదాంతశాస్త్రముతో ఎలా గుర్తించుకుంటారు అనే దానికి ఫలితముగా ఇది ఉన్నది. అయితే పునరుద్ధరణ వేదాంతశాస్త్రము మీకు స్థానికమైనది అయినా కాకపోయినా, దానితో సంభాషించు ప్రతి ఒక్కరికి ఎంతో ఇవ్వగల ఒక సంఘము యొక్క శాఖకు అది ప్రతినిధిగా ఉన్నది.

## ముగింపు

ఈ పాఠంలో మన క్రైస్తవ వేదాంతశాస్త్రము యొక్క అన్వేషణకు మార్గదర్శకమునిచ్చు కొన్ని ప్రాముఖ్యమైన అభిప్రాయములను మీ ముందుంచాము. మొదటిగా అపొస్తలుల విశ్వాస ప్రమాణమునకు అనుగుణంగా ఉన్న క్రైస్తవ వేదాంతశాస్త్రమును మనము నిర్వచించాము. క్రైస్తవ వేదాంతశాస్త్రములోనే పలు విధములైన సాంప్రదాయములు సంఘము యొక్క అనేక శాఖలను రూపిస్తున్నాయనే సత్యమును మనము తెలుసుకోవాలని కూడా మనము చూశాము; మరియు చివరిగా, ఈ పాఠములు పునరుద్ధరణ సాంప్రదాయము యొక్క ధోరణుల ద్వారా నడిపించబడతాయని కూడా గుర్తించాము.

ఈ సామన్య అభిప్రాయములను మనస్సులో ఉంచుకొనుట ద్వారా, వేదాంతశాస్త్ర విద్యార్థులు తరచుగా ఎదుర్కొను కొన్ని పొరపాట్లను మనము నివారించవచ్చు. మన అధ్యయనము యొక్క ఈ ఆకృతులను జ్ఞాపకముంచుకొనుట మీ వేదాంతశాస్త్రమును కట్టుట అను లక్ష్యము వైపు ముందుకు సాగుటలో మనకు సహాయం పడుతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.